PRABHATA SURYA

ప్రభాత సూర్య

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 12 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### రూ.189 ఎంట్రీలెవల్ ప్రీపెయిడ్ ప్లాన్ నిలిపేసిన ఎయిర్‌టెల్

దేశీయ టెలికాం రంగంలో చౌకైన ప్లాన్‌లను తొలగించే పరంపర ఇంకా కొనసాగు తున్నట్టు కనిపిస్తోంది. తాజాగా ప్రైవేట్ రంగ టెలికాం భారతీ ఎయిర్‌టెల్ తన కస్టమర్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది జూలైలో తీసుకొచ్చిన రూ. 189 ఎంట్రీ-లెవెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌ను తొలగించినట్టు సమాచారం. ప్రస్తుతం కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో ఈ ప్లాన్ కనిపించడంలేదు. ఈ ప్లాన్ ప్రధానంగా వాయిస్ కాల్స్ కోసం, తక్కువ డేటాతో అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్‌ను నిలిపివేయడం వల్ల కాల్స్ కోసం మాత్రమే సెకండరీ సిమ్‌లో దీన్ని ఉపయోగిస్తున్న వారికి ఖర్చులు పెరగనున్నాయి. ఇప్పుడు రూ. 199తో కనీస రీఛార్జ్ ప్లాన్‌కు మారాల్సి ఉంటుంది.




## మోంథా తుపానుతో 1,17,757 ఎకరాల్లో

# పంట నష్టం



- అత్యధికంగా 83,407 ఎకరాల్లో దెబ్బతిన్న వరి, తర్వాత పత్తి 30,144, మొక్కజొన్నకు 2,097 ఎకరాలలో నష్టం
- రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ తుది నివేదిక.. త్వరలో ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం
- ఎన్‌డీఆర్‌ఎఫ్ కింద కేంద్రం నుంచి పరిహారం కోరాలని రాష్ట్ర సర్కారు నిర్ణయం

హైదరాబాద్

అక్టోబర్ చివరి వారంలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మోంథా తుపాను కారణంగా జరిగిన నష్టం తుది నివేదికను వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి అందించింది. ఈ తుపాను కారణంగా 27 జిల్లాల్లోని 1,22,242 మంది రైతులకు చెందిన 1,17,757 ఎకరాలలో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు ఆ నివేదికలో వెల్లడించింది. తుపాను అనంతరం వ్యవసాయ శాఖకు చెందిన క్షేత్రస్థాయి ఏఈవోలు 4,47,864 ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపించారు. కాగా, వరి పొలాలు, పత్తి చేనుల్లో నిలిచిన నీటిని బయటకు పంపించిన అనంతరం జరిపిన సర్వే ద్వారా ఆయా జిల్లాల్లో జరిగిన నష్టంపై తుది నివేదికను వ్యవసాయ శాఖ రూపొందించింది. ఇందులో అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 21,408 మంది రైతులకు చెందిన 23,580 ఎకరాల విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. ఆ తరువాత వరంగల్‌లో 19,736 ఎకరాలు, కరీంనగర్‌లో 11,473 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఉమ్మడి జిల్లాల పరంగా చూస్తే వరంగల్ పూర్వ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, - మిగతా2లో

## ఆత్మాహుతి దాడా? అనూహ్య పేలుడా?







- ఢిల్లీ బాంబుదాడిపై భిన్నాభిప్రాయాలు.. దొరికిపోతానన్న భయంతో బాంబు పేల్చాడంటున్న పోలీసులు
- ఉద్దేశపూర్వకంగానే పేల్చి ఉండొచ్చని మరికొందరి వాదన.. కేసు దర్యాప్తు ఎన్‌ఐఏకు అప్పగింత
- హ ర్యానాలోని ఫరీదాబాద్ కేంద్రంగా ఉగ్ర కుట్ర.. అల్ ఫలాహ్ యూనివర్సిటీలో ముగ్గురు వైద్యుల అరెస్టు
- 11 గంటలపాటు కారులోనే తిరిగిన ఉగ్రవాది.. పేలుడుకు వాడిన కారు దర్యాప్తులో కీలకం


3

## బిహార్ పీఠంపై మళ్లీ ఎన్డీయే!





- మహాగఠ్‌బంధన్‌కు మరోసారి నిరాశే
- ప్రశాంత్ కిశోర్ పార్టీకి ఘోర పరాభవం
- ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో వెల్లడి



## కుట్రదారులను వదిలిపెట్టం

- చట్టం ముందు నిలబెట్టి, కఠినంగా శిక్షిస్తాం
- అమాయకుల ప్రాణాలు బలిగొన్న ముష్కరులకు గుణపాఠం తథ్యం
- ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరిక
- ఢిల్లీ బాంబు పేలుడులో మరణాల పట్ల దిగ్భ్రాంతి
- భూటాన్ మాజీ రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మోదీ
- బాంబు పేలుడు బాధితుల కోసం ప్రత్యేక ప్రార్థనలు

వివరాలు 3లో..

## అక్షరయోధుడికి కన్నీటి వీడ్కోలు

- పాడె మోసిన సీఎం రేవంత్‌రెడ్డి
- వేల సంఖ్యలో తరలివచ్చిన సాహితీవేత్తలు, అభిమానులు
- అందెశ్రీకి 'పద్మశ్రీ' పురస్కారం ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామన్న సీఎం

2







## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఘటన.. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం
- డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన భారీ ప్రాణనష్టం
- భావోద్వేగంతో ప్రయాణికులు కన్నీటి పర్యంతం
- చౌటుప్పల్ నుంచి వచ్చిన మంటలార్పిన ఫైరింజన్లు

2

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. పోలింగ్ 48.47 శాతమే



- ఉదయం మందకొడిగా.. చివరి గంటలో సందడిగా ఓటేసిన నియోజకవర్గ ప్రజానీకం
- పోలింగ్ ప్రశాంతం... కొన్నిచోట్ల ఉద్రిక్త వాతావరణం
- కోడ్ ఉల్లంఘన, దొంగ ఓట్లపై పార్టీల పరస్పర ఆరోపణలు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్, సాయంత్రం వరకు కూడా అంతంత మాత్రంగానే సాగింది. అయితే చివరి గంటలో మాత్రం పోలింగ్ బూత్‌లలో ఓటర్ల సందడి కనిపించింది. షెడ్యూల్ ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ గడువు ముగియడంతో గేట్లు మూసివేసి అప్పటివరకు క్యూ లైన్లలో ఉన్న వారిని మాత్రమే ఓటు వేసేందుకు అనుమతించారు. పలు పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ఉదయమే ఓట్లు వేసి డ్యూటీలు, వివిధ పనులకు వెళ్లాలనుకున్న ఓటర్లు తీవ్ర ఇబ్బంది గురయ్యారు. - మిగతా2లో



## బిహార్‌లో 69 శాతం ఓటింగ్

- ముగిసిన రెండో విడత పోలింగ్
- మొదటి దశకు మించి ఓటేసిన జనం
- కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76.26%
- నవాదాలో అత్యల్పంగా 57.31శాతం

3

# బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్ల నిధులు విడుదల చేయాలి








**నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి**
**బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో**
**కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపుతో ఉంది**
**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య**

**భువనగిరి, నవంబర్ (ప్రభాత సూర్య):** నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం పాలకులు అలసత్వానికి నిదర్శనం అని ప్రాజెక్టును పూర్తి చేయడంలో గతంలో ఉన్న ఇప్పుడు ఉన్న పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించినారు. ఇప్పటికైనా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్లు నిధులు విడుదల చేసి, నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరినారు. మంగళవారం సిపిఎం జిల్లా పనులను పరిశీలన రిజర్వాయర్లో భూములు గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో, లప్పనాయక్ తండా, తిమ్మాపురం, చౌక్లనాయక్ తండా నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మొదటి నుంచి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు పలుమార్లు చెప్పిన పట్టించుకోక అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగాని వదిలేసి గద్దె దిగిందని, ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో అదే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది ఎకరాల సాగులోకి వస్తుందని దానితో రైతులకు వ్యవసాయ కూలీలకు వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయి విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90 ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, రైతులకు సాగునీరు అందించడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసి నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకన్న ఉపశమనం లభిస్తుంది తెలిపారు. నిర్వాసిత గ్రామమైన చౌక్లానాయక్ తండకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. సుమారు పదహారు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామంలో భూ నిర్వాసితులు భూములు ఇబ్బందులు పడుతున్నారని మా క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది అని అన్నారు. ప్రభుత్వ భూమి మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని, ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం రైతులు చాలా కోల్పోతున్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో సంవత్సరాలు తరబడి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. 2013 భూ సేకరణ చట్టప్రకారం భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో కూడా అవకాశం కల్పించి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము నిర్వాసితులకు రావలసిన డబ్బులకు అందించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులతో పాటు భూమి మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పైన ప్రభుత్వము వెంటనే స్పందించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మద్దేపురం రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మండల, పట్టణ కమిటీ సభ్యులు మధ్యపురం బాల నరసింహ, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, లక్ష్మీ నరసయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్, దయ్యాల మల్లేశం, మాటూరి కవిత, నరాల చంద్రయ్య, యండి బాబు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ జేఏసీ ఛైర్మన్ మంద రంజిత్ కుమార్ కి డాక్టరేట్ డిగ్రీ ప్రదానం







**కృషికి ప్రతీకగా మరో మైలురాయి**

**కూకట్ పల్లి, నవంబర్ 11 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్రంలోని అగ్ర సాంకేతిక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) నుండి ఎనర్జీ సిస్టమ్స్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీను మంద రంజిత్ కుమార్ 2025 నవంబర్ 11న పొందడం గర్వకారణం. డిజైన్ అండ్ ఎనాలిసిస్ అఫ్ ఎస్ పి వి సిస్టమ్స్ ఎంపీపీటీ టెక్నిక్స్" అనే అంశంపై ఆయన విలువైన పరిశోధన చేశారు. ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. మంద రంజిత్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో ప్రాథమిక విద్యనభ్యసించి, 10వ తరగతిలో మండలంలో రెండవ ర్యాంక్ సాధించారు. తరువాత కొత్తగూడెం నలందా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 920 మార్కులు సాధించి, ఎంసెట్ ద్వారా పాల్వంచాలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్) శాఖలో బి.టెక్ సీటు పొందారు. బి.టెక్ సమయంలోనే ఆల్ ఇండియా గేట్ పరీక్షలో అద్భుత ర్యాంక్ సాధించి, జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఎం.టెక్ సీటు పొందారు. ఎం.టెక్‌ను జేఎన్‌టీయూహ్‌లో విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, మళ్లీ ఆల్ ఇండియా గేట్ ర్యాంక్ ఆధారంగా జేఎన్‌టీయూహ్‌లోనే పీహెచ్.డి ప్రవేశం పొందడం ఆయన విద్యా ప్రయాణంలో మరో గొప్ప ఘట్టంగా నిలిచింది. విద్యార్థి జీవితంలో ఆయన కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా విద్యార్థి నాయకుడిగా ఎదిగి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారు. విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ, జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా విలువైన సేవలు అందించారు. తదుపరి, ఆయన జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ పదవికి కూడా నియమితులయ్యారు. విద్యార్థి ఉద్యమాలతో పాటు తన పరిశోధనలో కూడా పట్టుదలతో కొనసాగి, నేడు డాక్టరేట్ డిగ్రీ సాధించడం ఆయన కృషి, రంజిత్ కుమార్ ఒకే కమ్యూనిటీతో కాకుండా అన్ని కమ్యూనిటీలతోనూ మంచినడవడి, పరస్పర గౌరవభావం కొనసాగిస్తూ,తన పుట్టిన కమ్యూనిటీకి న్యాయం జరిగేలా అనేక పోరాటాలు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలతో సమానమైన సంబంధాలు కొనసాగిస్తూ, ఐక్యత, సామాజిక సమానత్వం కోసం తనదైన రీతిలో కృషి చేస్తున్నారు. తన విద్యా ప్రయాణం మాత్రమే కాదు, సమాజం పట్ల కూడా ఆయనకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయం. తన మాల కమ్యూనిటీ అభ్యున్నతి కోసం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, సమాజ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్ జేఏసీ కమిటీ, మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరఫున మంద రంజిత్ కుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులోఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయస్థాయి యోగా పోటీలకు రోజ్ బడ్స్ విద్యార్థులు ఎంపిక

**రోజ్ బడ్స్ ప్రధానోపాధ్యాయులు బేగం జానీ**



**చౌటుప్పల్.నవంబర్ 11. ప్రభాత సూర్య:** యోగ సాధన చేయటం వలన ఆరోగ్యంతో పాటు , ఆత్మవిశ్వాసం పెరుగుతుందని రోజ్ బర్డ్స్ ప్రధానోపాధ్యాయురాలు బేగంజాని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రోజ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేగంజాని తెలిపారు. గత నెల అక్టోబర్ 12న రోజు బర్డ్స్ పాఠశాల విద్యార్థులు ఆదియోగ పరమేశ్వర యోగ ఫౌండేషన్, గ్లోబల్ ఆథ్లెటిక్స్ యోగ స్పోర్ట్స్ ఫెడరేషన్ భారత్ వారు సంయుక్తంగా నిర్వహించిన నాలుగవ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో పాల్గొని 6 బంగారు పతకాలు,10 వెండి పథకాలు గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు వచ్చేనెల డిసెంబరు 27, 28 తేదీలలో వెస్ట్ బెంగాల్ లోని నేచర్ చెడునాథ్ హై స్కూల్ ఏ ఎం టి ఏ హౌరా లో జాతీయస్థాయి యోగ క్రీడా పోటీలలో పాల్గొంటారని సంతోషం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థుల్లో ఎం రాకేష్, జి ఉమేష్, ఎల్ లితిక్ ప్రియాన్, పి అన్విక్ష, పి సాత్విక్ రెడ్డి, ఎం అఖిల్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేగంజాని మాట్లాడుతూ... త్వరలో జరగనున్న జాతీయ స్థాయి యోగ క్రీడ పోటీల్లో విద్యార్థులు విజయం సాధించి రాష్ట్రానికి, జిల్లాకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రానున్న జాతీయ పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## అందెశ్రీ ఊపిరి ఆగెనా..!!



**బాలు కత్తుల**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 11(ప్రభాత సూర్య):** ప్రతిభ ఉండాలే గాని చదువు అబ్బకున్న మేలే.. ప్రతిభ ఉంటే ప్రపంచమే పట్టం కడుతుంది అబ్బురపోయేలా విజయం నిలబెడుతుంది నంది అవార్డు గ్రహీత డాక్టర్ అందెశ్రీ విషయంలో రుజువయింది తెలంగాణ ఉద్యమకారుడిగా లోకకవిగా సామాజికవేతగా వాగ్గేయకారుడిగా ప్రజా గాయకుడిగా అక్షరం ముక్క రాకపోయినా అందనంత ఎత్తుకు ఎదిగిన అందెశ్రీ తెలంగాణ భాష యాస మూస కోసం పరితపించిన యోగి తెలంగాణ జాతీయ గీతాన్ని రచించిన జాతిరత్నం తెలంగాణ మలిదశ ఉద్యమంలో విరబోసిన తేజం మానవత్వం మంటగలుస్తుంటే ముసుగు తెరలను తట్టి లేపిన అక్షరజ్ఞాని అందెశ్రీ కలం జనహితం సమాజ హితమే తప్ప ప్రతిపక్షపాతం కాదు మట్టితో దోస్తానం అక్షరజ్ఞాన ప్రస్థానం పశు వుల కాపరిగా సాహిత్యమే తన ఊపిరిగా సాహిత్య జిజ్ఞాస అందెశ్రీ జీవన గమనం మీ ఊపిరి ఆగిన గొంతుక ఆగిన జనం గుండెల్లో మీ పాట సజీవంగా వర్ధిల్లుతుంది

## అందెశ్రీ మరణం కళారంగానికి తీరని లోటు

**చౌటుప్పల్ లో తెలంగాణ రాష్ట్ర గీత రచయితకు ఘన నివాళులు**
**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్**




**చౌటుప్పల్.నవంబర్11. ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత,ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ మరణం తెలంగాణ సాంస్కృతిక కళారంగానికి తీరని లోటని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రజాకవి, తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డా'శ్రీ అందేశ్రీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ.. ప్రజాకవి అందేశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటన్నారు.ఆయన కవిత్వాలు తెలంగాణ నలుమూల సుపరిచితం ఆయన భతికంగా మన మధ్య లేకపోయిన ఆయన కవిత్వాలు ద్వారా ఆయన ఎపుడు సజీవంగానే ఉంటారని తెలిపారు. రాష్ట్ర సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సమాజాన్ని తన పాటలతో చైతన్యపరిచి తెలంగాణ ప్రజల మధ్యలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన ఆటపాటలతో యువతను ఉద్యమం వైపు మళ్లించిన గొప్పకవి అందెశ్రీ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను, ఉద్యమ చరిత్రను ఖండాంతరాలకు పరిచయం చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, కళా రంగానికి తీరనిలోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ కోఆర్డినేటర్ పెద్దగొని రమేష్ గౌడ్ , యువజన యువజన కాంగ్రెస్ మునుగోడు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింతల రాజు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చౌట లింగుస్వామి , యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు వరకల రాము , ఆవుల రాజు , పబతి వెంకటేష్ , చింతల శివ ప్రసాద్, మలిగే మల్లేష్,తోరుపునూరి రవి గౌడ్,తోరుపునూరి లింగుస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉదరి శ్రీనివాస్ , బోయ సంపత్ , రాజు, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు బోయ నవీన్ , డాకోజు అజయ్, ఎర్ర శ్రవణ్,దిలీప్ , తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 11:** భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మాధురి హాజరై, మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ,మహా విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 ను జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టి ఫలితంగానే భారతదేశంలో విద్యా విస్తరణకు పునాదులు వేశారని, దేశ యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి విశాలాక్షి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లు,కలెక్టరేట్ సిబ్బంది, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న లింగయ్యకు రూ.50 వేలు ఆర్థిక సాయం

**మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ మానవత్వం చాటుకున్నారు**



**గట్టుప్పల్ ప్రభాత సూర్య 11** గట్టుప్పల్ మండలం, ధర్మతండాకు చెందిన కరెంటోతూ లింగయ్యకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తేరటుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ వీరమళ్ళ శ్రీశైలం గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారి ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకుని తన వంతు సహాయంగా రూ.50,000/- నగదు అందజేశారు. ఆయన చేసిన ఈ సాయం గ్రామ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. "అనారోగ్యంతో బాధపడుతున్న లింగయ్య కుటుంబానికి ఇది ఎంతో తోడ్పాటు అవుతుంది" అని స్థానికులు అభినందించారు.

# పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

పీ ప్రావీణ్య జిల్లా కలెక్టర్.
పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్.
సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.
పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి.
సింగూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలను
ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 11:** ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ పి. ప్రావీణ్య మండల కేంద్రమైన పుల్కల్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం వివరాలు ఇప్పటివరకు తూకం వేసి మిల్లులకు పంపిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం సరైన తేమ శాతం ఉన్న ధాన్యం తూకం వేసి వెంటనే మిల్లులకు పంపించాలని సిబ్బందికి సూచించారు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఆర్పిఎం ఎక్కువగా ఉంచి హార్వెస్టర్లు నడిపేలా అవగాహన కల్పించాలని తాసిల్దార్ కు సూచించారు. ఆర్పిఎం ఎక్కువగా ఉంచితే ధాన్యం లో తాలు రాదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై హార్వెస్టర్ యజమానులకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని కోదండ రామా ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పత్తి





కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు రైతులకు నూతన పత్తి కొనుగోలు విధానంపైఅవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ,అధికారులకు మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు కిసాన్ కంపాస్ యాప్ స్లాట్ బుక్ చేసుకొని అందులో సూచించిన విధంగా నిర్ణీత సమయానికి సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలని సూచించారు. పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి : కలెక్టర్ పి ప్రావీణ్య పుల్కల్ మండల పర్యటనలో భాగంగా సింగూరు లోని సాంఘిక సంక్షేమ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు . విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని స్టోర్ రూమ్ను, డైనింగ్ హాల్ను,కిచెన్ షెడ్ ను పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బియ్యం సంచుల కింద బియ్యం తడవకుండా చెక్కలు వేసి వాటిపై బియ్యం సంచులు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం వచ్చిన స్కూలు యూనిఫామ్ క్లాత్ ను వెంటనే పంపి యూనిఫామ్స్ కుట్టించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో తాగునీటి వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి అయినట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతం చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు .పుల్కల్ మండలం గొంగ్లూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇండ్లును కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం స్థాయినిబట్టి వెంట వెంటనే బిల్లులు మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి మంజూరైన ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం లో ఏ దశల్లో ఉన్నాయో అధికారులు అడిగితెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్ డి ఓ పాండు, సంబంధిత శాఖల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పగిళ్ల శంకర్ కుటుంబానికి కర్నాటి వెంకటేశం ఆర్థిక సాయం



**గట్టుప్పల్, ప్రభాత సూర్య నవంబర్ 11:** గట్టుప్పల గ్రామానికి చెందిన పగిళ్ల శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం గప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ మరణం గ్రామానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కష్టసమయంలో ఇలాంటి కుటుంబాలకు తోడుగా ఉండటం మనందరి బాధ్యత అని అన్నారు.

## విద్యే సమాజ అభివృద్ధికి మూలం

:సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 11:** మహాత్మా జ్యోతిబా బాలుర పాఠశాల, సంగారెడ్డిలో ఈ రోజు జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన శిబిరం ప్రధాన జిల్లా మరియు సెషన్స్ జడ్జి కమ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ జి. భవాని చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ, భారత తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్మరించి, విద్య ప్రతి వ్యక్తికి మౌలిక హక్కు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శక శక్తి అని వివరించారు.ఆమె విద్యార్థులకు న్యాయ అవగాహన, పిల్లల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. ధన్‌రాజ్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని, న్యాయ స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత:

మరికల్ ఎస్సై రాము




**నారాయణపేట జిల్లా ప్రతినిధి: నవంబర్ 11 (ప్రభాత సూర్య)** నారాయణపేట జిల్లా మరికల్ పట్టణ టౌన్ లోని వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కర్ణాటక రాష్ట్రం నుండి షాద్‌నగర్ వైపు వెళ్తున్న వాహనంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా గోవులను తరలిస్తున్నందున మరికల్ పోలీసులు పట్టుకొని తనిఖీ చేసి విచారించగా వాహనంలో 8 ఎద్దులు, 5 గోవులు, 1 గేదె ఉన్నట్లు గుర్తించమని వాటికి ఎలాంటి పర్మిషన్ లేదు అని కర్ణాటక రాష్ట్రం గంగావతి గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ రామన, యజమాని ఖలీం లపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మరికల్ ఎస్ఐ రాము తెలిపారు. పట్టుబడిన గోవులను నర్వ మండలంలోని శంకర్‌లింగం గోశాలకి తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గోవులను ఎలాంటి అనుమతి లేకుండా తరలించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గారు హెచ్చరించారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే ఉద్దేశాన్ని మానుకోవాలి

లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
తెలంగాణ లంబాడి జేఏసీ రాష్ట్ర
సమన్వయకర్త భూక్య శోభన్ నాయక్



**ఖమ్మం(సూర్య ప్రతినిది)** ఖమ్మంలో ఇటీవలే జరిగిన లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలంగాణ లంబాడి జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త భూక్య శోభన్ నాయక్ లంబాడిల అందరూ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే రాజకీయ కుట్రను మానుకోవాలని ఇంతకాలం అన్నాదమ్ములుగా కలిసి ఉన్న ఎస్టీలను విడగొట్టాలని చూస్తున్నా వారికి తగిన గుణపాఠం చెప్పి ఎస్టిల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుడు తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు అని అన్నారు.

## చెరుకు రైతుకు మద్దతు ధర అందేలా చూడాలి


:పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.
రైతులు, అధికారులు,చక్కర కర్మాగారాల
యజమాన్యా లతో కలెక్టర్ సమావేశం.
చక్కెర కర్మాగారాలను అధునికరించాలి.
చెరుకు హార్వెస్టింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికల రూపొందించాలి.
హార్వెస్టింగ్ అయిన చెరుకు వెంటనే ఫ్యాక్టరీ కి చేర్చాలి.
ఫ్యాక్టరీ జోన్ నాన్ జోన్ అంటూ వ్యత్యాసం
చూపకుండా రైతులందరికీ ఒకే ధర చెల్లించాలి.
మద్దతు ధర, రవాణాచార్జిల విషయంలో రైతులు
కంపెనీలు ఎవరు నష్టపోకుండా చూడాలి.
యంత్రాల ద్వారా నరికే చెరుకు సహేతుకంగా ఉండాలి.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 :**చెరుకు రైతుకు గిట్టుబాటు అయ్యేలా చక్కర కర్మాగారాల యజమాన్యాలు మద్దతు ధర నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోచక్కర కర్మాగారాల ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు షుగర్ కేన్ ఇన్స్పెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి తదితరులతో కలిసి ప్రస్తుత సీజన్లో చెరుకు క్రషింగ్, మద్దతు ధర నిర్ణయించడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ,రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు,నష్టపోకుండా కంపెనీ నష్టపోకుండా రైతుకు గిట్టుబాటు అయ్యేలా మద్దతు ధర చెల్లించాలని రెండు రోజుల్లో మద్దతు ధరలతో పాటు రవాణాచార్జీల నిర్ణయం కూడా కంపెనీలు ప్రకటించాలని ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులకు సూచించారు. చక్కర ఫ్యాక్టరీల యజమాన్యాలు ఫ్యాక్టరీల యజమాన్యాలు తమ జోన్ పరిధి నాన్ జోన్ పరిధి రైతుల పట్ల వ్యత్యాసం చూపకుండా అధిక ధరను ప్రకటించాలన్నారు. చెరుకు యంత్రాల ద్వారా చెరుకు హార్వెస్టింగ్ చేసే రైతులకు తరువు శాతాన్ని నిబంధనల మేరకు తీసుకోవాలన్నారు రైతులకు రైతుకు మధ్య వ్యత్యాసాన్ని చూపడం సరికాదన్నారు వ్యవసాయ అధికారుల సహాయంతో సహాయ చేరుకు కమిషనర్ పర్యవేక్షించి ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా రైతులందరికీ మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్




(రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ రైతులకు అందాల్సిన రవాణా ప్రోత్సాహాన్ని విత్తన ప్రోత్సాహాలను ప్రతి రైతుకు అందించాలని ఫ్యాక్టరీల యజమాన్యాలకు సూచించారు.జహీరాబాద్ మొగుడంపల్లి మండలాలకు చెందిన రైతులకు కూడా అందాల్సిన రైతులను వెంటనే ఇవ్వాలని ఫ్యాక్టరీల యజమాన్యాలను ఆదేశించారు. ఫ్యాక్టరీలకు వచ్చిన చెరుకు 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా చూడాలని గణపతి ఫ్యాక్టరీ జోన్ కు సంబంధించి రైతులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత రైతుల చేరుకు క్రషింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెరుకు రైతులకు సలహాలు సహకారాలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ మొబైల్ నెంబర్ను అందుబాటులో ఉంచాలని కంపెనీల యాజమాన్యాలను ఆదేశించారు. అవసరమైతే వ్యవసాయ అధికారుల సహాయం తీసుకొని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఒకరోజు ఒక గ్రామంలో హార్వెస్టింగ్ జరిగితే ఆ గ్రామానికి సంబంధించిన చెరుకు మొత్తం 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా పక్కా ప్రణాళికను రూపొందించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. నిర్ణయాన్ని సహేతుకంగా రైతులకు లాభదాయకంగా ఉండేలా ప్రకటించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ప్రతినిధులు కృష్ణమోహన్, యుగంధర్, వెంగల్ రెడ్డి రవీందర్ రెడ్డి గోపి చక్కర శాఖకు సంబంధించి శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, శివప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీం పోలీసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (ప్రభాత సూర్య)** నారాయణపేట జిల్లా నర్వ మండలం, ఉందేకోడు గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోలి విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ రాంగ్ కాల్స్ రాంగ్ మెసేజ్ లు మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు జ్యోతి, కవిత లు మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని చిన్నప్పటినుండి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు , చెనప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఎండి హమీద్,
మోటివేషనల్ స్పీకర్ ఎండి యూసఫ్, ఎండి గౌస్
మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల
ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ




**చౌటుప్పల్.నవంబర్ 11. ప్రభాత సూర్య :** దేశ భవిష్యత్తును రూపొందించడంలో, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో విద్య ముఖ్య భూమిక పోషిస్తుందని జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఎండి హమీద్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో జాతీయ విద్య దినోత్సవాన్ని పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విజిలెన్స్ అధికారి ఎండి హమీద్, మోటివేషనల్ స్పీకర్ ఎండి యూసఫ్, స్థానిక నాయకులు ఎండి గౌస్ పాల్గొని భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం, అలాగే జాతీయ విద్య దినోత్సవంను, మైనార్టీ గురుకుల వ్యవస్థాపక దినోత్సవాలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నైపుణ్యంతో కూడిన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చాలాకాలం పని చేశారని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అబుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మన దేశంలో ఏటా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం, దేశ ప్రగతి వ్యక్తిగత శ్రేయస్సులో చదువు పోషించే పాత్ర గురించి అవగాహన కల్పించడం ఈరోజు ముఖ్య ఉద్దేశమని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ, తెలుగు అధ్యాపకుడు బి వెంకటేష్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండలో శ్రీనిధి స్పెషాలిటీ డయాగ్నోస్టిక్స్,, క్లినిక్ ప్రారంభం




**నల్గొండ నవంబర్ 11 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా శ్రీనిధి స్పెషాలిటీ డయాగ్నొస్టిక్స్ మరియు క్లినిక్ ను నారబోయిన సంజయ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ డయాగ్నోస్టిక్ సెంటర్లో లివర్,, కిడ్నీ, హెచ్ఐవి, టైఫాయిడ్, థైరాయిడ్, మలేరియా, డెంగ్యూ, మొదలకు రక్త పరీక్షలు సాంకేతిక, టెక్నాలజీతో నాణ్యమైన నమ్మకమైన, సరసమైన ధరలకు, నిర్దిష్ట సమయంలో పరీక్షల ఫలితాలు ఇవ్వబడునని ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నల్గొండ బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు ఏకగ్రీవ ఎన్నిక

**నల్గొండ నవంబర్ 11 ప్రభాత సూర్య** తేదీ 11 నవంబర్ 2025 రోజున నల్లగొండ జిల్లాలోని బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు అనుబంధ బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు మేధావులు ,, మాల మహానాడు నాయకుల సర్వసభ్య సమావేశము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, జిల్లా కోర్టు ప్రక్కన) నల్లగొండ లో శ్రీ చక్రహరి రామరాజు జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ కి అనుబంధంగా నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ ఏర్పడింది. ఈ కి జిల్లా చైర్మన్గా శ్రీ చక్రహరి రామరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. , విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ రంగంలో 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించేవరకు రాష్ట్ర పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణను రూపొందించి జయప్రదం చేస్తానని అన్నారు. 42 రిజర్వేషన్ల హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వము మరియు అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వము తత్సారం చేస్తూ, రిజర్వేషన్లను అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం దగ్గర తీసుకొని పోయి 42% రిజర్వేషన్లు అమలు చేసే దిశగా, చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా కుంటి సాకులు చెప్పకుండా శీతాకాల సమావేశంలో ఈ బిల్లును ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో పెట్టి చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇవి సాధించే వరకు గల్లి నుండి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేస్తూ సాధిస్తామన్నారు. చట్టబద్ధంగా రావలసిన మా హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు అష్టాంగ కార్యక్రమాలను నిర్వహించ తనిపెట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీల సత్తాను ఢిల్లీ ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జేఏసీలు ఈ కార్యక్రమాలను అమలు చేసి మన సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామరాజు, తండు సైదులు గౌడ్, సింగం రామ్మోహన్ గారు, కేశబోయిన శంకర్ ముదిరాజ్ గారు, కంది సూర్యనారాయణ గారు, కాసోజు విశ్వనాధం గారు, నకరికంటి కాశయ్య గౌడ్ గారు, నేలపట్ల సత్యనారాయణ గారు, నల్ల సోమ మల్లన్న గారు, జెల్లా ఆదినారాయణ గారు, వాడపల్లి సాయిబాబా గారు, గుంటోజు



గోవర్ధనా చారి, నోముల రవి, ఆరూరు వెంకటేశ్వర్లు, గుంటోజు వెంకటాచారి, ఎరుకల శంకరయ్య గౌడ్, సొల్లేటి రమేష్, కాసోజు శంకరాచారి, చిక్కుళ్ళ రాములు, చాగంటి రాములు ముదిరాజ్, మిరియాల యాదగిరి, చొల్లేటి ప్రభాకర్, నల్ల మదు యాదవ్, గోలి విజయ్ కుమార్, ఓం పూరి వెంకటాచారి, జువాది ఇంద్రయ్య, పసుపులేటి సీతారాములు, రాపోలు పరమేష్, నాగులపల్లి శ్యాంసుందర్, మాధవి గౌడ్, రాజు ముదిరాజ్, సింగారం మల్లయ్య ముదిరాజ్, నాగిళ్ల దామోదర్, పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల బాలికలు ఖమ్మం 1 ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సీయల్ జూనియర్ కాలేజీ ఖమ్మం గర్ల్స్ -1 లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం-వరంగల్-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఖమ్మం ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిఐహెచ్ సంస్థ ప్రతినిధి జైనుల్ పాషా ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.ప్రధాన అతిథులు ప్రసంగిస్తూ విద్యార్థుల విజయాలలో కళాశాల అధ్యాపకులు మరియు ప్రిన్సిపాల్ అఖిల కృషి విశేషమని పరిగణించారు. తాజాగా కళాశాల నీట్ ఐఐటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ



గురుకుల విద్యా వ్యవస్థలో మార్పులకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిఎఫ్వో మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి సహకారంతో ఐఐటీ నీట్ విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయిస్తాం అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంలో కళాశాల నుండి ఈ సంవత్సరం ఎంబిబిఎస్ నిట్ సీట్లను



సాధించిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అతిథులందరూ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మంచి భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ ఎస్ అరుణకుమారి పిఆర్టీయూ జిల్లా నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) విజిలెన్స్ బృందం కళాశాల ప్రిన్సిపల్ అఖిల మరియు కళాశాల అధ్యాపక బృందం పేరెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువత ప్రాణాలు విలువైనవే

# లైసెన్స్, నిబంధనలు తప్పనిసరి

**వనపర్తి :** ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఇంట్లో ఎదురు చూస్తున్న వాళ్లే బాధపడతారు విషాదంగా మారకూడదంటే ట్రాఫిక్ రూల్స్ పాటించండి -ఎస్పీ: రావుల గిరిధర్, ,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని కలెక్టర్ విజ్ఞప్తి .యువత రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలి? అవగాహన కార్యక్రమంలో అధికారులు పిలుపు.స్టంట్లు, ట్రిబుల్ రైడింగ్, అతివేగం? ప్రాణాలు ప్రమాదంలోకి నెట్టే అలవాట్లు: అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డు కట్ట -రోడ్డు భద్రతపై విద్యార్థులకు పిలుపు 18 సంవత్సరాల వయస్సు నిండకుండా, లైసెన్స్ పొందకుండానే వాహనాలు నడపవద్దని, సరైన శిక్షణ పొందకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు. మంగళవారం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం (ఐ.డి.ఒ సి) సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఐఏఎస్., జిల్లా ఎస్పీరావుల గిరిధర్, ఐపిఎస్., కలిసి వనపర్తి పట్టణంలోని కళాశాల, పాఠశాల విద్యార్థులకు ట్రాఫిఫ్ మరియు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యువత రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు ఎట్టిపరిస్థితిలో నడపవద్దని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయడం, వాహనాన్ని వేగంగా నడిపి అకస్మాత్తుగా బ్రేకులు వేయడం, యువత స్టంట్ లు చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల భారత దేశంలో ప్రతి నాలుగు నిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, యూటర్న్ ఎక్కడ తీసుకోవాలి, జీబ్రా క్రాసింగ్, డివైడర్ టర్న్ తదితర రోడ్డు నిబంధనల పై యువత



అవగాహన కలిగి వుండాలని సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు తెలియకపోవడం, తెలిసిన వాటిని పాటించకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. మన దేశంలో సంవత్సరానికి 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు, భాగస్వామి మన రాకకోసం ఎదురు చూస్తుంటారని, ఎదురుచూపు విశాకరంగా మారిపోవద్దని యువతను హెచ్చరించారు. ప్రమాదాలు జరుగకుండా నివారించేందుకు యువత ముందుకు రావాలని, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలుసుకొని వాటిని పాటించాలన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనల పై శిక్షణ పొందటమే కాకుండా తమ జూనియర్లకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలు, పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో భద్రతా చర్యల పర్యవేక్షణ

ఢిల్లీలో జరిగిన బాంబు దాడుల నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఈరోజు ఆలయంలోని భద్రతా విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి,భక్తుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, క్షుణ్ణమైన తనిఖీలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, లగేజ్ స్కానింగ్ మరియు అత్యవసర ప్రతిస్పందన చర్యలు వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు.చైర్మన్ మాట్లాడుతూ ?"ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్క భక్తుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం అనుమతించబడదు," అన్నారు.అలాగే సెక్యూరిటీ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి, అన్ని ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.



## నల్గొండ బీసీ జేపీసీ చైర్మన్

చక్రహరి రామరాజు ఏకగ్రీవ ఎన్నిక



**నల్గొండ నవంబర్ 11 ప్రభాత సూర్య** తేదీ 11 నవంబర్ 2025 రోజున నల్లగొండ జిల్లాలోని బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు అనుబంధ బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు మేధావులు ,, మాల మహానాడు నాయకుల సర్వసభ్య సమావేశము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, జిల్లా కోర్టు ప్రక్కన) నల్లగొండ లో శ్రీ చక్రహరి రామరాజు జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ కి అనుబంధంగా నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ ఏర్పడింది. ఈ కి జిల్లా చైర్మన్గా శ్రీ చక్రహరి రామరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు., విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ రంగంలో 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించేవరకు రాష్ట్ర పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణను రూపొందించి జయప్రదం చేస్తానని అన్నారు. 42 రిజర్వేషన్ల హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వము మరియు అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వము తత్సారం చేస్తూ, రిజర్వేషన్లను అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం దగ్గర తీసుకొని పోయి 42 రిజర్వేషన్లు అమలు చేసే దిశగా, చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా కుంటి సాకులు చెప్పకుండా శీతాకాల సమావేశంలో ఈ బిల్లును ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో పెట్టి చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇవి సాధించే వరకు గల్లి నుండి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేస్తూ సాధిస్తామన్నారు. చట్టబద్ధంగా రావలసిన మా హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు అష్టాంగ కార్యక్రమాలను నిర్వహించ తనిపెట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీల సత్తాను ఢిల్లీ ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జేఏసీలు ఈ కార్యక్రమాలను అమలు చేసి మన సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామరాజు, తండు సైదులు గౌడ్, సింగం రామ్మోహన్ గారు, కేశబోయిన శంకర్ ముదిరాజ్ గారు, కంది సూర్యనారాయణ గారు, కాసోజు విశ్వనాధం గారు, నకరికంటి కాశయ్య గౌడ్ గారు, నేలపట్ల సత్యనారాయణ గారు, నల్ల సోమ మల్లన్న గారు, జెల్లా ఆదినారాయణ గారు, వాడపల్లి సాయిబాబా గారు, గుంటోజు గోవర్ధనా చారి, నోముల రవి, ఆరూరు వెంకటేశ్వర్లు, గుంటోజు వెంకటాచారి, ఎరుకల శంకరయ్య గౌడ్, సొల్లేటి రమేష్, కాసోజు శంకరాచారి, చిక్కుళ్ళ రాములు, చాగంటి రాములు ముదిరాజ్, మిరియాల యాదగిరి, చొల్లేటి ప్రభాకర్, నల్ల మదు యాదవ్, గోలి విజయ్ కుమార్, ఓం పూరి వెంకటాచారి, జువాది ఇంద్రయ్య, పసుపులేటి సీతారాములు, రాపోలు పరమేష్, నాగులపల్లి శ్యాంసుందర్, మాధవి గౌడ్, రాజు ముదిరాజ్, సింగారం మల్లయ్య ముదిరాజ్, నాగిళ్ల దామోదర్, పాల్గొన్నారు.

## డాన్ బాస్కో స్కూల్ దగ్గర ఉద్రిక్తత

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ పోలింగ్ నేపథ్యంలో డాన్ బాస్కో స్కూల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు పోలింగ్ కేంద్రంలోకి ఏజెంట్లు వెళ్లారంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. నవీన్ యాదవ్ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లినప్పుడు తమ ఏజెంట్లను ఎలా బయటికి పంపిస్తారు అంటూ పోలింగ్ కేంద్రంలో రాగిడి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగారు. ఈ నేపథ్యంలో న్ బాస్కో స్కూల్ వద్దకు భారీగా పోలీసులను తరలించారు. బీఆర్ఎస్ శ్రేణులు కుడా భారీగా అక్కడికి చేరుకున్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్**

**జగిత్యాల :** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడం సరికాదని, రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వైస్ చైర్మన్ సిరాజోద్దీన్ మన్సూర్, నాయకులు మీర్ ఖాజీం అలీ, జుబేర్ మాలిక్, రియాజ్, సోహైల్, ఖైసార్, నాజీమ్, నేహాల్, సలావొద్దీన్ మున్నా, అఫ్రోజ్, నహిద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు,పోలీసు జగిలాలు,బాంబ్ డిస్పోజల్ టీం తో తనిఖీలు**

**జగిత్యాల :** కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు. హై అలర్ట్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన సందర్భంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్, లేదా 100 నెంబర్ కి కు సమాచారం అందించాలని జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణలో తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో నాన్ లోకల్ నాయకులపై ఎన్నికల సంఘం ఆగ్రహం

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ లపై చర్యలకు ఆదేశం**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్‌లో నాన్ లోకల్ నాయకులపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ పోలింగ్ బూత్‌కు రావడంపై సీరియస్ అయింది. ఓటర్లను ప్రభావితం చేసేలా

## బిహార్ పీఠంపై మళ్లీ ఎన్డీయే!

న్యూఢిల్లీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మంగళవారం ముగిశాయి. రెండు విడతల్లో జరిగిన పోలింగ్‌లో రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడయ్యాయి. బిహార్ అధికార పీఠం మరోసారి జాతీయ ప్రజాస్వామ్య కూటమి(ఎన్డీయే)కే దక్కబోతున్నట్లు మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ తేల్చిచెప్పాయి. విపక్ష మహాగఠ్‌బంధన్‌కు నిరాశ తప్పదని పేర్కొన్నాయి. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీకి ఘోర పరాజయం ఎదురుకాబోతున్నట్లు స్పష్టంచేశాయి. యాక్సిస్ మై ఇండియా, టుడేస్ చాణక్య ఎగ్జిట్ ఫోల్స్ ఫలితాలు బుధవారం వెల్లడికానున్నాయి. బిహార్‌లో మొత్తం అసెంబ్లీ స్థానాలు 243. ప్రభుత్వ ఏర్పాటుకు 122 మంది సభ్యుల మద్దతు అవసరం. మెజార్టీ మార్కును ఎన్డీయే సులభంగా చేరుకుంటుందని మంగళవారం ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పాలనకు ఈ ఎన్నికలు రిఫరెండమేనన్న వాదనలు వినిపించిన సంగతి తెలిసిందే.

## నిఠారీ హత్యల కేసులో కోలీ నిర్దోషి సుప్రీంకోర్టు సంచలన తీర్పు



దిల్లీ

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిఠారీ హత్యల కేసులో ప్రధాన ముద్దాయి సురేంద్ర కోలీని నిర్దోషిగా ప్రకటిస్తూ సుప్రీం కోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. అత్యంత దారుణమైన ఈ సామూహిక హత్యలకు అసలు కారకుడెవరన్నది సుదీర్ఘ విచారణ తర్వాతా నిర్ధారించలేకపోవడం విచారకరమని వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతో కూడిన ధర్మాసనం కోలీ సమర్పించిన క్యూరేటివ్ పిటిషన్‌ను అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు నిర్ణయంతో కోలీ విడుదలకు మార్గమేర్పడింది. మిగిలిన నిఠారీ హత్య కేసుల్లో గతంలోనే సురేంద్ర కోలీని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. నోయిడాలోని నిఠారీ ప్రాంతంలో మోనిందర్ సింగ్ పంధేర్ అనే వ్యాపారి ఇంటి వెనుక ఉన్న మురుగు కాలువలో 2006 డిసెంబరు 29న 8 మంది పిల్లల అస్థిపంజరాలు లభించడంతో నిఠారీ హత్యలు వెలుగులోకి వచ్చాయి. ఆ సమయంలో పంధేర్ ఇంట్లో సురేంద్ర కోలీ పని మనిషిగా ఉన్నాడు. 'మరే కేసులోనూ అతణ్ని నిర్బంధించాల్సిన అవసరం లేకుంటే వెంటనే విడుదల చేయవచ్చు' అని ధర్మాసనం పేర్కొంది.

## బిహార్‌లో 69 శాతం ఓటింగ్

పట్నా



బిహార్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నితీశ్ కుమార్‌పై ప్రజాభిప్రాయ సేకరణగా భావిస్తున్న అత్యంత కీలకమైన రెండో విడత పోలింగ్‌లో అత్యధికంగా సుమారు 69 శాతం ఓటింగ్ నమోదైంది. నవంబర్ 6వ తేదీన మొదటి విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 65.09 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకోగా, ఈసారి అంతకుమించి జనం పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. సమయం పూర్తయిన తర్వాత కూడా బూత్‌ల వద్ద బారులు తీరి కనిపించారు. పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశాలున్నాయని పరిశీలకులు అంటున్నారు. ముఖ్యంగా, ముస్లింల ప్రాబల్యమున్న కిషన్‌గంజ్‌లో ఏకంగా 76.26 శాతం ఓటింగ్ నమోదు కావడం విశేషం. పొరుగునున్న కటిహార్‌లో 75.23 శాతం, పుర్నియాలో 73.79 శాతం, అరారియాలో 67.79 శాతం నమోదైంది. అత్యల్పంగా నవాడాలో 57.31 శాతం మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల సమయానికి రాష్ట్రంలో 60 శాతం మార్కును దాటని ఏకైక జిల్లా కూడా ఇదే కావడం గమనార్హం. మొదటి విడతలో 121 నియోజకవర్గాల్లోని 3.75 కోట్ల మంది అర్హులైన ఓటర్లకుగాను 65.09 శాతం మంది ఓటేశారు. ఈసారి 122 స్థానాల్లో 3.70 కోట్ల మంది ఓటర్లుండగా 1,302 మంది పోటీ చేస్తున్నారు.

**గతం కంటే 9 శాతం ఎక్కువ**

రాష్ట్రంలో రెండో విడత పోలింగ్‌లో రికార్డుస్థాయిలో 68.79 శాతం ఓటింగ్ నమోదైందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి(సీఈవో) వినోద్ సింగ్ గుంజియాల్ తెలిపారు. రెండు విడతల్లో కలిపి 66.91 శాతం మంది ఓటేసినట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. 1951 తర్వాత మొదటిసారిగా భారీ ఓటింగ్ నమోదైందని చెప్పారు. అదేవిధంగా, పురుషుల కంటే మహిళలే అత్యధికంగా ఓటేశారని చెప్పారు. 2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇది 9.6 శాతం ఎక్కువని ఆయన వివరించారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 57.29 శాతం ఓటింగ్ నమోదైందని గుర్తు చేశారు. మరో 2 వేల పోలింగ్ స్టేషన్ల ఓటింగ్ వివరాలు అందాల్సి ఉన్నందున, ఓటింగ్‌శాతం పెరిగే అవకాశముందన్నారు. తాజా ఫలితాలపై ఇండియా కూటమి నేతలు..ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయడానికి ఇదే నిదర్శనమని పేర్కొనగా, గతంలోనూ ఇలాంటి సందర్భాల్లోనూ ప్రభుత్వాలు కొనసాగిన ఉదాహరణ లున్నాయని ఎన్డీయే నేతలంటున్నారు. మొదటి, రెండో విడత పోలింగ్ సందర్భంగా అత్యధికంగా 70 శాతానికి మించి ఓటింగ్ నమోదైన జిల్లాలు గంగా నది ఉత్తర ప్రాంతంలోని అత్యధిక జనసాంద్రత కలిగి, ఎన్డీయేకు గట్టి పట్టున్న ప్రాంతాలు కావడం విశేషం. అదే సమయంలో, ముస్లింలు ఎక్కువగా ఉన్న కిషన్‌గంజ్, కటిహార్, పుర్నియా జిల్లాల్లో గత ఎన్నికల్లో ఇండియా కూటమి వైపు మొగ్గు చూపారు. ప్రజలు ప్రత్యామ్నాయం వైపు ఎదురు చూస్తున్నా రనేందుకు ఓటింగ్ శాతాలే తార్కాణమని వ్యూహ కర్త ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఫలితాలు తమకు అనుకూలంగా ఉంటాయని అంచనా వేశారు.

**ఓటేసిన ప్రముఖులు..**

జేడీయూ యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ, జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ రాజేశ్ రామ్, రాష్ట్రమంత్రి నితీశ్ మిశ్రా తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# కుట్రదారులను వదిలిపెట్టం

థింపూ

ఢిల్లీ కారు బాంబు పేలుడు వెనుక ఉన్న కుట్రదారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని బంధించి, చట్టం ముందు నిలబెట్టి, కఠినంగా శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు సంస్థలు లోతుగా విచారిస్తున్నాయని, త్వరలోనే పూర్తి వివరాలు బయటకు వస్తాయని అన్నారు. అమాయక ప్రజలను పొట్టనబెట్టుకున్న ముష్కరులకు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ప్రధాని మోదీ మంగళవారం భూటాన్‌లో పర్యటించారు. భూటాన్ మాజీ రాజు జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్ 70వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. రాజధాని థింపూలోని చాంగ్లీమేథాంగ్ స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మోదీ ప్రసంగించారు. భారమైన హృదయంతో థింపూ సిటీకి వచ్చానని చెప్పారు. ఢిల్లీ పేలుడు ఘటనలో సాధారణ ప్రజలు మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోగలనని అన్నారు. ఆప్తులను కోల్పోయి దుఃఖసాగరంలో మునిగిపోయారని చెప్పారు. దేశం మొత్తం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సోమవారం రాత్రంతా దర్యాప్తు సంస్థల అధికారులతో మాట్లాడుతూనే ఉన్నానని తెలిపారు. పేలుడు సంబంధించి కీలక ఆధారాలు సేకరిస్తున్నారని వివరించారు. సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నానని వెల్లడించారు. కుట్రదారులను శిక్షించడం తథ్యమని పునరుద్ఘాటించారు.

**రాజ్యాంగ ప్రజాస్వామిక రాచరికం**

భారత్, భూటాన్ మధ్య శతాబ్దాలుగా బలమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్ జన్మదినోత్సవంలో పాల్గొనడం తన విధి అని వ్యాఖ్యానించారు. భారతీయుల తరఫున మాజీ రాజుకు, భూటాన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భూటాన్ అత్యాధునిక దేశంగా ఎదుగుతోందని ప్రశంసించారు. ఇక్కడ రాజ్యాంగ ప్రజాస్వామిక రాచరికం ఉందని అన్నారు. దేశంలో గ్రాస్ నేషనల్ హ్యాపినెస్ అనే వినూత్న విధానం ప్రవేశపెట్టారని కొనియాడారు. జ్ఞానం, నిరాడంబరత, ధైర్యం, నిస్వార్థ సేవ అనే లక్షణాల కలబోతే భూటాన్ రాజు అని శ్లాఘించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నెలకొల్పడంలో, సరిహద్దుల్లో శాంతిని కాపాడడంలో ఆయన నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారని నరేంద్ర మోదీ తెలిపారు. ఢిల్లీ బాంబు పేలుడు బాధితుల కోసం చాంగ్లీమేథాంగ్ స్టేడియంలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నమ్‌గేల్ వాంగ్‌చుక్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేలాది మంది భూటాన్ ప్రజలు హాజరయ్యారు. బాధిత కుటుంబాలకు భూటాన్ పాలకులు సంతాపం ప్రకటించారు. సానుభూతి వ్యక్తంచేశారు.

**భూటాన్‌కు రూ.4,000 కోట్ల రుణం**

భూటాన్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం రూ.4,000 కోట్ల రుణం ఇవ్వనున్నట్లు భారత్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య సంబంధ బాంధవ్యాలకు ఇంధన సహకారమే మూలస్తంభమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భూటాన్ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి భారత్ అందిస్తున్న సహకారాన్ని రాజు వాంగ్‌చుక్ ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధనం, ఆరోగ్య సంరక్షణ%–%ఔషధాలు, మానసిక ఆరోగ్య సేవల రంగంలో సహకారానికి భారత్, భూటాన్ మధ్య మూడు ఒప్పందాలు కుదిరాయి. భూటాన్‌లోని గెలెఫూ, సామ్‌త్సేలను భారత్‌తో రైలు నెట్‌వర్క్ ద్వారా అనుసంధానించబోతున్నామని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే భూటాన్ పారిశ్రామికవేత్తలు, రైతులకు భారత మార్కెట్లు సులువుగా అందుబాటులోకి వస్తాయన్నారు. రెండు దేశాలు కేవలం సరిహద్దులతోనే కాకుండా సంస్కృతులతో అనుసంధానం అవుతున్నాయని గుర్తుచేశారు.

**భూటాన్ రాజుతో మోదీ భేటీ**

భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నమ్‌గేల్ వాంగ్‌చుక్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. భారత్, భూటాన్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. ఇంధనం, అనుసంధానం, టెక్నాలజీ, రక్షణ వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై అభిప్రాయాలు పంచుకున్నారు. రెండు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు సైతం జరిగాయి. అనంతరం 1,020 మెగావాట్ల పునత్సాంగ్‌చు%–%2 హైడ్రోఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టును మోదీ, వాంగ్‌చుక్ ఉమ్మడిగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టును భారత్, భూటాన్ ఉమ్మడిగా అభివృద్ధి చేశాయి. ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను రెండు దేశాలూ పంచుకుంటాయి. భూటాన్ అభివృద్ధి ప్రయాణంలో తాము భాగస్వామి కావడం ఆనందంగా ఉందని మోదీ సోషల్ మీడియాలో పోస్టుచేశారు.

# ఆత్మాహుతి దాడా? అనూహ్య పేలుడా?

న్యూఢిల్లీ






ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం సాయంత్రం జరిగిన కారుబాంబు పేలుడు ఆత్మాహుతి దాడా? కాదా? అన్నదానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ పోలీసులు, ప్రభుత్వ వ ర్గాలు ఇది ఆత్మాహుతి దాడి కాదని చెబుతుండగా, మరికొందరు మాత్రం ఉగ్రవాది ఆత్మాహుతి దాడికే పాల్పడ్డాడని పేర్కొంటున్నారు.ఈ ఉగ్రకుట్ర మొత్తం హర్యానాలోని ఫరీదాబాద్ కేంద్రంగానే జరిగినట్లు పోలీసులు తెలిపారు. కారును నడిపిన ఉమర్ నబీతోపాటు మరో ఇద్దరు అందులో ఉన్నట్లు మొదట వార్తలు వచ్చినప్పటికీ.. ఉమర్ నబీ ఒక్కడే కారులో వెళ్లాడని పోలీసులు మంగళవారం ప్రకటించారు. ఈ కేసు దర్యాప్తును కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఎన్ఐఏకు అప్పగించింది. యూఏపీఏ చట్టం కింద మంగళవారం ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాంబుపేలుడులో సోమవారం ఘటనా స్థలంలోనే 9 మంది మరణించగా, మంగళవారం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్లో మరో ముగ్గురు మరణించటంతో మృతుల సంఖ్య 12కు చేరింది. మృతుల్లో ఏడుగురిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఢిల్లీ సీఎం రేఖాగుప్త మంగళవారం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడ్డవారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.

**అధికారుల గంటకో మాట..**

కారు బాంబు పేలినప్పటి నుంచి దాడి తీరుపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. మొదట సిలిండర్ పేలుడు అని భావించిన పోలీసులు.. తర్వాత ఉగ్ర దాడి అని ప్రకటించారు. మంగళవారం ఆత్మాహుతి దాడి అని మొదట అనధికారికంగా మీడియాకు తెలిపిన ఢిల్లీ పోలీస్ వర్గాలు.. సాయంత్రానికి ఉగ్రవాదులు భయంతోనే బాంబును పొరపాటున పేల్చి ఉంటారని తెలిపాయి. తన సహచర ఉగ్రవాదులంతా పోలీసులకు పట్టుబడటంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఫరీదాబాద్ నుంచి పారిపోయి తిరుగుతున్న ఉమర్ నబీ.. బాంబును పొరపాటున పేల్చేసి ఉంటాడని పేర్కొన్నాయి. పేలిన బాంబు కూడా పూర్తిగా తయారైన ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఈడీ) కాదని తెలిపాయి. ఆత్మాహుతి దాడి జరిగి ఉంటే ఆ ప్రదేశంలో గుంత పడి ఉండేదని, కారు లక్ష్యంపైకే నేరుగా దూసుకుపోయి ఉండేదని అభిప్రాయపడ్డాయి. అయితే, ఆత్మాహుతి ప్రతిసారి ఒకేలా జరగాలని ఏమీ లేదని మరికొందరు వాదిస్తున్నారు.

**దర్యాప్తులో కీలకంగా ఐ20 కారు..**

బాంబుపేలుడుపై దర్యాప్తులో దాడికి ఉపయోగించిన ఐ20 కారు (హెచ్‌ఆర్26సీఈ7674) కీలకంగా మారింది. ఈ కారు సోమవారం ఉదయం ఫరీదాబాద్ నుంచే ఢిల్లీకి వచ్చినట్లు గుర్తించారు. ఈ కారు సోమవారం ఉదయం 7.30 గంటలకు ఫరీదాబాద్‌లోని ఏషియన్ హాస్పిటల్ ముందు నుంచి వెళ్తున్న దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి. ఉదయం 8.30 గంటల సమయంలో ఈ కారు బదర్పూర్ టోల్‌ప్లాజాను దాటి ఢిల్లీలోకి ప్రవేశించింది. ఆ తర్వాత ఢిల్లీ నగరంలో చాలాచోట్ల తిరిగిన కారు.. మధ్యాహ్నం 3.19 గంటల సమయంలో ఎర్రకోట సమీపంలోని పార్కింగ్ కాంప్లెక్స్ వద్దకు వచ్చి ఆగింది. అక్కడే దాదాపు మూడు గంటలపాటు ఉన్న తర్వాత సాయంత్రం 6.22 గంటలకు ఎర్రకోటవైపు వెళ్లిపోయింది. ఆ తర్వాత 24 నిమిషాలకు 6.52 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ఈ కారు అక్టోబర్ 29వ తేదీన ఒక పెట్రోల్ బంక్ వద్ద ఉన్న పొల్యూషన్ చెక్ కేంద్రం వద్ద ఆగిన వీడియో కూడా బయటకు వచ్చింది. అదే రోజు ఈ కారును ఉమర్ నబీ కొనుగోలు చేయటం గమనార్హం. కారులో నుంచి ఉమర్ నబీతోపాటు మరో ఇద్దరు వ్యక్తులు బయటకు దిగి అక్కడ ఓ వ్యక్తితో కొద్దిసేపు మాట్లాడి పొల్యూషన్ చెక్ చేయించుకొని, తిరిగి కారులో వెళ్లిపోయారు. కాగా, ఫరీదాబాద్ నుంచి బయలుదేరినప్పటి నుంచి బాంబు పేలేవరకు దాదాపు 11 గంటలపాటు ఉమర్, మరో ఇద్దరు కారులో నుంచి బయటకు దిగలేదని పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ కారు మొదటి యజమాని సల్మాన్‌కు ఇంటిని అద్దెకు ఇచ్చిన దినేశ్ అనే వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

**రోగినీ చంపేశాడు**

కారు బాంబు పేలుడుకు కారణమైన ఉమర్ నబీ గతంలో జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ ఆసుపత్రిలో రెసిడెంట్ డాక్టర్‌గా ఉన్నప్పుడు ఓ రోగి మరణానికి కారణమయ్యాడని తాజాగా బయటపడింది. 2023లో నబీకి పై అధికారిగా ఉన్న రిటైర్డ్ డాక్టర్ జిలానీ రాంషో షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. ఆ తర్వాత అతడిని ప్రభుత్వం విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించారు. కాగా, ఉమర్ కుటుంబ సభ్యుల డీఎన్ఏతో కారుబాంబు పేలుడు ప్రదేశంలో సేకరించిన పలు శరీర భాగాల డీఎన్ఏ సరిపోలినట్లు పోలీసులు తెలిపారు. బాంబు దాడికి ముందు అతడు మూరు రోజుల ముందే అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వివరించారు.

## చదివింది వైద్యం.. అనుసరించింది ఉగ్రవాదం!

ఉమర్ నబీ.. పుల్వామా వాసి

శ్రీనగర్



కారు నడిపిన డాక్టర్ ఉమర్ నబీ

దిల్లీలో కారు బాంబు పేలుడుకు పాల్పడ్డాడని భావిస్తున్న ఉమర్ నబీ.. జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లా కోయిల్ గ్రామానికి చెందినవాడు. ఉమర్ తల్లి షమీమా బేగం, తండ్రి జీహెచ్ నబీ భట్. భట్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి దశాబ్దం క్రితమే పదవీ విరమణ చేశారు. ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎండీ (మెడిసిన్) పూర్తి చేసిన తర్వాత కొన్నేళ్లు జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా పని చేశాడు. తరువాత ఫరీదాబాద్‌లోని అల్‌ఫలాహ్ మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించాడు. ఉగ్ర కుట్రలో అతడు పాల్గొన్నాడంటే నమ్మలేకపోతున్నామని ఉమర్ వదిన ముజామిల్ తెలిపారు. అతడు చిన్నప్పటి నుంచి ఎవరితో కలవకుండా అంతర్ముఖుడిగా ఉండేవాడని, అతడికి ఎక్కువ మంది స్నేహితులూ లేరని వెల్లడించారు. 2 నెలల కింద ఉమర్ ఇంటికి వచ్చి వెళ్లాడని వెల్లడించారు.

## విదేశీ విద్యార్థులకు అమెరికాలో ఎలాంటి అడ్డంకులు లేవు : డొనాల్డ్ ట్రంప్



విదేశాలకు చెందిన విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇది దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'విదేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనమవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్న' అని వ్యాఖ్యానించారు. అమెరికాకు వచ్చేవారిని సగానికి తగ్గిస్తే కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందని, అయితే దేశంలోని సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే విదేశాల నుంచి వచ్చేవారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలకు, ప్రస్తుతం ఆయన మాట్లాడిన మాటలకు ఎలాంటి పొంతన లేదు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. పోలింగ్ 48.47 శాతమే

-మొదటిపేజీ తరువాయి

తర్వాత పరిస్థితి చక్కబడినా సాయంత్రం వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వైపు పెద్దగా రాలేదు. బస్తీల్లో మాత్రమే కొంత హడావుడి కనిపించింది. ఇక నియోజకవర్గంలో ఓటు ఉన్న ప్రముఖులు, సినీ తారలు, అధికారులు మాత్రం ఉదయమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా కోడ్ ఉల్లంఘన, దొంగ ఓట్లు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు పరస్పరంగా ఆరోపణలు చేశాయి. ప్రధాన పక్షాల అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు పోలింగ్ బూత్‌లు తిరుగుతూ ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద స్థానికేతర నేతలు తిరుగుతున్నారన్న ఆరోపణలపై ఎన్నికల కమిషన్ స్పందించి ఆదేశాల ఇవ్వడంతో పోలీసులు పలువురిపై కేసులు నమోదు చేశారు. మరోవైపు పోలీస్ యంత్రాంగం సాంకేతికతను వినియోగిస్తూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే తెలిసేలా 136 డ్రోన్‌లతో పర్యవేక్షించింది.

**కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్**

పలు పోలింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల మధ్య వాగ్వివాదం, తోపులాటలు వంటివి చోటు చేసుకున్నాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ ముగిసే సమయంలో..యూసుఫ్‌గూడలో దొంగ ఓట్లు వేస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక కాంగ్రెస్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి సునీత, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్‌తో కలిసి ఆందోళనకు దిగారు. దీనిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని కార్యకర్తలను చెదరగొట్టారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సునీతతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు షేక్‌పేట్ డివిజన్ అపెక్స్ హైస్కూల్ పోలింగ్ బూత్ వద్ద కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు లాఠీచార్జి చేసి రెండు వర్గాలను చెదరగొట్టారు. ఇక యూసుఫ్‌గూడ సవేర ఫంక్షన్ హాల్ వద్ద కూడా బీఆర్ఎస్ అభ్యర్థి సునీత, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతి బూత్‌కీ ఎందుకు తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీకష్ణానగర్‌లోని ఎ బ్లాక్ పోలింగ్ బూత్‌లో దొంగఓట్లు వేయిస్తున్నారని ఆరోపిస్తూ సునీత బైఠాయించారు. షేక్‌పేట్ అల్ఫల స్కూల్, సమత కాలనీల వద్ద గల పోలింగ్ స్టేషన్లలో భారీగా బోగస్ ఓటింగ్ జరుగుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రవణ్ ఆయా పోలింగ్ బూత్‌ల ముందు బైఠాయించారు.

కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఒక పోలింగ్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉండడంపై కాంగ్రెస్ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక్కడ కూడా ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

**దాదాపు 1 శాతం అధికంగా పోలింగ్**

చివరిసారిగా అందిన సమాచారం మేరకు ఈ ఉప ఎన్నికలో 48.42 శాతం పోలింగ్ నమోదైంది. అయితే దాదాపు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 47.58 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. పోలింగ్ కేంద్రాల వద్ద హడావుడి చూసి తాజా ఎన్నికలో 50 శాతానికి పైగా పోలింగ్ ఉంటుందని పలువురు భావించినప్పటికీ ఎప్పటి మాదిరే నమోదైంది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎన్నికలకు ఎంతోకాలం ముందునుంచే ఇంటింటికీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తప్పకుండా ఓట్లు వేయాల్సిందిగా కోరినప్పటికీ ఫలితం కన్పించలేదు. అధికారుల అవగాహన కార్యక్రమాలను కూడా స్థానికులు పట్టించుకోలేదు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

చిట్యాల

వికారాబాద్ జిల్లాలో బస్సును ఢీకొట్టిన టిప్పర్.. ఏపీలో బస్సు దగ్ధం ఘటనలు మరువక ముందే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు శివారులో సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన బస్సు ప్రమాదం గుగుర్పాటుకు గురి చేసింది. హైదరాబాద్ నుంచి నెల్లూరు జిల్లా కొండాపురానికి వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో షార్ట్ సర్క్యూట్‌తో ఇంజన్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గుర్తించిన బస్సు డ్రైవర్ కృష్ణ కేకలేసి ప్రయాణికులను అప్రమత్తం చేశారు. నాన్ ఏసీ బస్సు కావడంతోపాటు తెరిచిన కిటికీల నుంచి, వెనుకవైపు డోర్ నుంచి ప్రయాణికులు త్వరత్వరగా బయటకు రావడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. వారు చూస్తుండగానే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఇంజన్‌లో షార్ట్ సర్క్యూట్ అయినా డీజిల్ ట్యాంకుకు మంటలంటుకోకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్‌లోని బీరంగూడ నుంచి ఇద్దరు డ్రైవర్లు, 29 మంది ప్రయాణికులతో ఎన్ఎల్01బీ 3250 నంబరు బస్సు సోమవారం రాత్రి 11 గంటలకు బయలుదేరింది. రాత్రి వేళ కావడంతో డ్రైవర్ కృష్ణ యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ శివారులో 20 నిమిషాలు బస్సును నిలిపాడు. ఆయనతోపాటు కొందరు ప్రయాణికులు టీ తాగాక బస్సు బయలు దేరింది. చిట్యాల మండలం వెలిమినేడు శివారులోని పిట్టంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఇంజన్ నుంచి పొగ, మంటలు వస్తుండటంతో డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. బస్సులో మంటలొస్తున్నాయని ప్రయాణికులంతా కిందకు దిగాలని కేకలేశాడు. అంతకు ముందే టీ తాగడానికి బస్సు ఆపడంతో మెళకువగా ఉన్న ప్రయాణికులు.. డ్రైవర్ కేకలతో 2 నిమిషాల్లో వెనుక ద్వారం, కిటికీల నుంచి కిందకు దిగారు. అయినా లోపలెవరైనా ఉన్నారా? అని ప్రయాణికులు వేస్తున్న కేకలతో స్లీపర్ సీటులో నిద్రిస్తున్న ప్రయాణికుడు లేచి.. దిగడానికి ప్రయత్నిస్తుండగానే ఓ ప్రయాణికురాలు అతని చేతిని పట్టుకుని కిందకు లాగేశారు. బస్సు పేలిపోయే ప్రమాదం ఉందని, దూరంగా వెళ్లాలని డ్రైవర్ హెచ్చరించాడు. తాము చూస్తుండగానే బస్సు దగ్ధమవుతున్న దృశ్యాలను చూస్తూ.. ఇది కలా.. నిజమా..? అని, దిగకుంటే తమ పరిస్థితేమిటని భావోద్వేగంతో కన్నీటి పర్యంతమయ్యారు. బస్సులో అసలు రక్షణ చర్యల్లేవని, అగ్ని ప్రమాద నివారణకు జాగ్రత్తలు తీసుకోలేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఇచ్చిన సమాచారంతోనే చౌటుప్పల్ నుంచి వచ్చిన 2 అగ్నిమాపక శకటాలు మంటలను ఆర్పేశాయి. ప్రమాద సంగతి తెలియగానే నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు, చిట్యాల ఏఎసఐ వెంకటయ్య ఆధ్వర్యంలో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద నేపథ్యంలో ఆ అర్ధరాత్రి.. రహదారిపై వెళ్లే ఇతర వాహనాల్లో సొంతూళ్లకు బయలు దేరగా, సీఐతోపాటు పోలీసులు కూడా వారికి సహకరించారు. విహారి ట్రావెల్స్ పేరిట నెల్లూరు - హైదరాబాద్ మధ్య రాకపోకలు సాగిస్తున్న ఈ బస్సును నాగాలాండ్‌లో రిజిస్ట్రేషన్ (ఎన్ఎల్01బీ3250) చేశారు. బస్సు యజమాని పేరు కడిమళ్ల శరత్ కాగా, హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు రూ.8,605 జరిమాన చెల్లించాల్సి ఉంది.

**మంటలను గమనించి అప్రమత్తం చేశా**

'చౌటుప్పల్ శివారులో టీ బ్రేక్ తర్వాత బయలు దేరిన 20 నిమిషాలకు మంటలు రావడం గమనించా. 2 నిమిషాల్లోనే అందరిని అప్రమత్తం చేశాను. ప్రయాణికులందరూ సురక్షితంగా కిందికి దిగారు' అని డ్రైవర్ కృష్ణ తెలిపారు.

## మొంథా తుపానుతో
## 1,17,757 ఎకరాల్లో పంట నష్టం

-మొదటిపేజీ తరువాయి

మహబూబాబాద్, జనగాం జిల్లాల్లో కలిపి సుమారు 40వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. అత్యల్పంగా గద్వాల జిల్లాలో 12 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు నివేదికలో పేర్కొన్నారు.

**83,407 ఎకరాల్లో వరి పంటకు నష్టం**

మొంథా తుపాను కారణంగా పొట్ట దశ, కోతల దశలో ఉన్న వరి అధికంగా దెబ్బతిన్నది. 27 జిల్లాల్లో వరి పంటకు 83,407 ఎకరాల్లో నష్టం వాటిల్లగా, పత్తి 30,144 ఎకరాలు, మొక్కజొన్న 2,097 ఎకరాలలో దెబ్బతిన్నది. ఇదిలా ఉండగా పంట నష్టపోయిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.10 వేల చొప్పున చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన ప్రభుత్వం రూ.117.76 కోట్లు చెల్లించాల్సి ఉంది. కాగా కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్‌డీఆర్ఎఫ్ కింద పంట నష్టానికి పరిహారం కోరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్‌డీఆర్ఎఫ్ కింద ఎకరం విస్తీర్ణంలో ఇసుక మేటలకు రూ.7,285, నీటిపారుదల కింద సాగైన పంటలకు రూ.6,880, వర్షాధార పంటలకు రూ.3,440, తోటలకు ఎకరానికి రూ. 9,106 చొప్పున మొత్తం రూ.70 కోట్ల మేర కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పరిహారం కింద చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు మొంథా తుపాను నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాన్ని పంపించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పంట నష్టం వివరాలను కేంద్రానికి పంపించనున్నట్లు ఆయన చెప్పారు. త్వరలోనే పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎకరానికి రూ. 10 వేల చొప్పున పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

# అక్షరయోధుడికి కన్నీటి వీడ్కోలు

హైదరాబాద్



అక్షర యోధుడు, సహజ కవి అందెశ్రీ(64) అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. అధికార లాంఛనాలతో ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో మంగళవారం మధ్యాహ్నం ఆయన కుమారుడు దత్తు... అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. పోలీసులు గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపి 'గార్డ్ ఆఫ్ ఆనర్' సమర్పించారు. ఉదయం హైదరాబాద్ లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీనగర్ వరకు అంతిమయాత్ర సాగింది. ఘట్‌కేసర్ నుంచి ఖననం చేసే ప్రదేశం వరకు సీఎం రేవంత్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం పాడె మోసి... అందెశ్రీపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. సీఎంతోపాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కూడా పాడె మోశారు. అందెశ్రీ ఆకస్మిక మరణంతో బరువెక్కిన హృదయాలతో ఉన్న ఆయన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి ఓదార్చారు. అంతిమ సంస్కారాలు పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు. అంతకుముందు వేల సంఖ్యలో తరలివచ్చిన ఉద్యమకారులు, సాహితీవేత్తలు, అభిమానులు ఉద్యమ గీతాలు, డప్పు దరువుల మధ్య అక్షరయోధుడికి ఘన నివాళి అర్పించారు. అరుణోదయ బృందంతో విమలక్క ఉద్యమ గీతాలు ఆలపించారు.

పాఠ్యపుస్తకాల్లో 'జయ జయహే తెలంగాణ' అంతిమ సంస్కారాలు పూర్తయ్యాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... "ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అందెశ్రీ గొప్ప పాత్ర పోషించారు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం' గీతాన్ని పాఠ్యపుస్తకాల్లో ప్రథమ అంశంగా చేర్చుతాం. రానున్న క్యాబినెట్ సమావేశంలో మంత్రుల సహకారంతో ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటాం. తన గళాన్ని తెలంగాణకు అంకితం చేసిన అందెశ్రీ కుటుంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోంది. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం. ఆయన్ను ఖననం చేసిన ప్రాంతాన్ని స్మృతివనంగా తీర్చిదిద్దుతాం. అందెశ్రీ రచించిన 'నిప్పులవాగు' పుస్తకం 20 వేల ప్రతులను ప్రభుత్వ గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఈ పుస్తకం యువతకు, ఉద్యమకారులకు, సమస్యలపై పోరాడే వారికి దిక్సూచిలా పనిచేస్తుంది. తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన అందెశ్రీని 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించుకోవాల్సిన అవసరముంది. ఈ విషయమై గతంలోనే కేంద్రానికి ప్రతిపాదన పంపాం. మరోసారి ప్రధాని మోదీని కోరుతాం. ఇందుకు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కూడా చొరవ చూపాలి. అందెశ్రీని కోల్పోవడం నాకు, నా కుటుంబానికి తీరని లోటు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన్ను కలవడానికి ప్రయత్నిస్తే నిరాకరించారు. రాజకీయ పార్టీల వ్యక్తులను వేదికలపైనే కలుస్తానని, వ్యక్తిగతంగా కలవనని చెప్పిన గొప్ప వ్యక్తి అందెశ్రీ. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు పట్టణంలో చదువుతున్న తమ్ముడిని కలవడానికి... ఊర్లో వ్యవసాయం చేసే అన్న వచ్చిన అనుభూతి కలిగేది. పరిపాలనలో పేదలకు ప్రయోజనం చేకూర్చాలనే ఆలోచన వచ్చినప్పుడు గద్దరన్నతోపాటు సమానమైన స్ఫూర్తిని అందెశ్రీ నాకు కలిగించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి శ్లాఘించారు. అంతిమయాత్రలో మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, మాజీ మంత్రి, మేడ్చల్

# బరాజ్‌ల కాంట్రాక్టర్లు బ్లాక్ లిస్టులో!

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణ బాధ్యతలు స్వీకరించకపోతే బ్లాక్ లిస్టులో పెడతామని నిర్మాణ సంస్థ 'ఎల్ అండ్ టీ%-%పీఈఎస్'జాయింట్ వెంచర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. అదే తరహాలో అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిర్మాణ సంస్థలకూ నోటీసులు జారీ చేసింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణకు ముందుకు రాని పక్షంలో వాటి నిర్మాణ సంస్థలైన అఫ్కాన్స్%-%విజేత%-%పీఈఎస్, నవయుగ%-%జీఎండబ్ల్యూ జాయింట్ వెంచర్‌లను బ్లాక్‌లిస్టులో పెట్టి రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలు నిర్వహించే టెండర్లలో పాల్గొనకుండా నిలువరిస్తామని హెచ్చరించింది. ఈ%-%ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌తోపాటు ఇతర సంప్రదాయ పద్ధ తుల్లో నిర్వహించే టెండర్లలో పాల్గొనకుండా అడ్డుకుంటామని స్పష్టం చేసింది. దీనితోపాటు ఈ సంస్థలకి సంబంధించి ప్రభుత్వం వద్ద డిపాజిట్లతోపాటు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్న పెండింగ్ బిల్లులనూ జప్తు చేసుకుంటామని హెచ్చరించింది. రెవె న్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి బరాజ్‌ల పునరుద్ధరణకి కానున్న వ్యయంతోపాటు జరిగిన నష్టానికి పరిహారాన్ని ఆయా నిర్మాణ సంస్థల నుంచి రికవరీ చేస్తామని చెప్పింది. ఈ చర్యల నుంచి తప్పించుకోవాలంటే ఆయా బరాజ్‌ల మరమ్మతులకు తక్షణమే తమ సిబ్బంది, సామగ్రి, యంత్రాలను క్షేత్రస్థాయిలో మోహరించాలని నిర్మాణ సంస్థలకు ఆదేశించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ రామగుండం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఈ నెల 3న అఫ్కాన్స్, నవయుగ జాయింట్ వెంచర్ల జనరల్ మేనేజర్లకు నోటీసులు జారీ చేశారు. వారంలోగా స్పందన తెలపాలని ఆదేశించారు.

**రెండుసార్లు అంచనాల పెంపు**

రూ.1785 కోట్ల అంచనాతో అన్నారం బరాజ్ ని ర్మాణానికి 2016 మార్చి 1న పాలనాపర అనుమతు లు జారీ చేయగా, ఆ తర్వాత అంచనాలను 2018 మే 19న రూ.2456.51 కోట్లకు, ఆ తర్వాత 2022 సెప్టెంబర్ 6న రూ.2734.81 కోట్లకు పెంచారు. ఇదే తరహాలో సుందిళ్ల బరాజ్ అంచనాలను సైతం రెండు పర్యాయాలు పెంచారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకి 2019లో వచ్చిన వరదలతో వాటికి దిగు వన రక్షణగా ఏర్పాటు చేసిన సీసీ బ్లాకులు కొట్టుకుపోయాయి. రక్షణగా ఉండాల్సిన వీయరింగ్ కోట్ సైతం కొట్టుకుపోయింది. రెండు బరాజ్‌లలో పలు చోట్లలో బుంగలు ఏర్పడి నీళ్ల లీకయ్యాయి. వీటికి మరమ్మతులు నిర్వహించి పునరుద్ధరించాలని కోరు తూ 2019%-%22 మధ్యకాలంలో ఐదు నోటీసులు జారీ చేసినా నిర్మాణ సంస్థలు స్పందించలేదు.

**సొంత ఖర్చుతో మరమ్మతులు జరపాలి**

అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులను సొంత ఖర్చుతో చేపట్టి అందుకు అవసరమైన పరీక్షలను నిర్వహించాలని తాజా నోటీసుల్లో నిర్మా ణ సంస్థలను నీటిపారుదల శాఖ కోరింది. ఒప్పంద కాలంలోనే బరాజ్‌లకి నష్టాలు చోటుచేసుకున్న నేపథ్యంలో వాటి పునరుద్ధరణ బాధ్యత నిర్మాణ సంస్థలదేనని తేల్చి చెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిఫారసుల మేరకు రెండు బరాజ్‌ల భద్రత కోసం నిర్వహించిన తాత్కాలిక మరమ్మతులకు సంబంధించిన వ్యయాన్ని చెల్లించాలని కోరుతూ వాటి నిర్మాణ సంస్థలు గతంలో లేఖలు రాయడం అన్యాయమని ప్రభుత్వం పేర్కొంది.



## బిజినెస్

# మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధర

### రూ.189 ఎంట్రీలెవల్ ప్రీపెయిడ్ ప్లాన్ నిలిపేసిన ఎయిర్‌టెల్




దేశీయ టెలికాం రంగంలో చౌకైన ప్లాన్‌లను తొలగించే పరంపర ఇంకా కొనసాగుతున్నట్టు కనిపిస్తోంది. తాజాగా ప్రైవేట్ రంగ టెలికాం భారతీ ఎయిర్‌టెల్ తన కస్టమర్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది జూలైలో తీసుకొచ్చిన రూ. 189 ఎంట్రీ–లెవెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌ను తొలగించినట్టు సమాచారం. ప్రస్తుతం కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో ఈ ప్లాన్ కనిపించడంలేదు. ఈ ప్లాన్ ప్రధానంగా వాయిస్ కాల్స్ కోసం, తక్కువ డేటాతో అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్‌ను నిలిపివేయడం వల్ల కాల్స్ కోసం మాత్రమే సెకండరీ సిమ్‌లో దీన్ని ఉపయోగిస్తున్న వారికి ఖర్చులు పెరగనున్నాయి. ఇప్పుడు రూ. 199తో కనీస రీఛార్జ్ ప్లాన్‌కు మారాల్సి ఉంటుంది. ఈ ప్లాన్ ఎంచుకున్న వారికి 100 ఎస్సెమ్మెస్‌లతో పాటు రోజుకు 2జీబీ డేటా, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ లభిస్తాయి. అయితే, ప్రజలు ఎక్కువ డేటాను ఉపయోగించుకునేలా మొబైల్ కంపెనీలు చౌకైన ప్లాన్‌లను తొలగిస్తున్నాయని చాలామంది నిపుణులు భావిస్తున్నారు. దీని వల్ల వినియోగదారులు తరచుగా ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉండటానికి వీలవుతుంది. ప్రస్తుతం అందిస్తున్న ఉచిత, అపరిమిత 5జీ డేటాను పరిమితం చేయాలని టెలికాం కంపెనీలు భావిస్తున్నాయి. ఇదే జరిగితే, వినియోగదారులు మునుపటిలా ఇంటర్నెట్ వాడకాన్ని కొనసాగించడానికి ఖరీదైన డేటా ప్లాన్‌లను కొనుగోలు చేయాల్సి రావొచ్చు.

### ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు కీలక ప్రతిపాదనలు పంపిన కేంద్రం



దేశంలోని ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్యాకేజ్డ్ వస్తువులు, ఉత్పత్తులకు సంబంధించి 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్(వస్తువు తయారైన దేశం)' ఆధారంగా సెర్చ్ చేసే ఫిల్టర్‌ను తప్పనిసరి చేయాలని ప్రతిపాదించింది. దీనివల్ల డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌లలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. వినియోగదారులు ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నప్పుడు ఉత్పత్తుల మూలాన్ని సులభంగా గుర్తించేలా చేయడం ద్వారా సరైన సమాచారం ఆధారంగా కొనుగోలు చేయడానికి వీలవుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం ఓ ప్రకటనలో డ్రాఫ్ట్ లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) (రెండవ) సవరణ నియమాలు–2025 ద్వారా ప్రస్తుత ప్యాకేజింగ్ నియమాలను మార్చాలని యోచిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఫీచర్ ద్వారా ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అవసరమైన సమాచారాన్ని గుర్తించడం మరింత సులభం అవుతుంది. దీనిపై ప్రజాభిప్రాయం కోసం మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేసింది. ఈ నెల 22 వరకు అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను సులభంగా కనుగొనే వీలు కల్పించడం ద్వారా 'ఆత్మనిబర్భర్ భారత్', 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాల లక్ష్యానికి మద్దతు లభిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.



భారతీయులకు అత్యంత ఇష్టమైన వాటిల్లో బంగారం ముందు వరుసలో ఉంటుంది. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాలు ధరించేందుకు ఇష్టపడుతుంటారు. పండగలు, పెళ్లిళ్లు, శుభకార్యాల వంటి సమయాల్లో బంగారం తప్పనిసరిగా ఉండాల్సిందే. ఒంటిపై బంగారం ఎంత ఎక్కువ ఉంటే అంత గౌరవంగా భావిస్తారు. అందుకే వీలైనంత మేరకు బంగారం కొంటునే ఉంటారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందంటేనే మన భారతీయులు ఏ స్థాయిలో బంగారం వినియోగిస్తారో అర్థమవుతుంది. అయితే, ఈ 2025లో బంగారం ధరలు ఊహించని స్థాయిలో కొండెక్కాయి. అయితే దీపావళి తర్వాత కాస్త దిగివచ్చి ఊరట కల్పించాయి. ఇక తగ్గుతాయిలే అనుకునే సరికి మళ్లీ పెరుగుతున్నాయి. ఇవాళ బంగారం రేట్లు భారీగా పెరిగాయి. ఇవాళ తులం బంగారం రేటు ఏకంగా రూ.1650 మేర పెరిగింది. మరి ప్రముఖ జువెలర్స్‌లో 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ రేటు ఎంతుందో తెలుసుకుందాం. తనిష్క్ జువెలరీలో ఈరోజు 22 క్యారెట్ల ఆభరణాల బంగారం రేటు 1 గ్రాముకు రూ.110 మేర పెరిగి రూ. 11,335 వద్దకు చేరుకుంది. ఇక 10 గ్రాములు (తులానికి) రూ. 1100 మేర పెరిగి రూ. 1,13,350 వద్దకు చేరుకుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఈ రోజు 22 క్యారెట్ల నగల తయారీ బంగారం రేటు గ్రాముకు రూ. 11,350 వద్ద ఉంది. ఇక తులానికి (10 గ్రాములకు) రూ. 1,13,500 వద్దకు చేరుకుంది. ప్రముఖ జువెలరీ సంస్థ జొయాలుక్కాస్‌లో ఈరోజు 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ రేటు 1 గ్రాముకు రూ. 11,350 వద్ద ఉంది. అదే తులానికి అయితే రూ. 1,13,500 వద్ద ట్రేడవుతోంది. లలితా జువెలరీలో ఈరోజు 22 క్యారెట్ల బంగారం రేటు 1 గ్రాముకు రూ. 11,350 వద్ద ఉంది. అలాగే తులం (10 గ్రాములకు) ఈరోజు రూ. 1,13,500 పలుకుతోంది. కల్యాణ్ జువెలర్స్‌లో ఈరోజు 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ ధర గ్రాముకు రూ. 11,350 గా ఉండగా 10 గ్రాములకు రూ .1,13,500 వద్దకు చేరుకుంది. దేశీయ మార్కెట్లో బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీపెరుగుతున్నాయి.

## 12 దేశాల్లోని ప్రవాసులూ పేటీఎం యాప్ వినియోగించుకోవచ్చు




వినియోగదార్ల చెల్లింపుల అనుభూతిని మరింతగా పెంచేందుకు, సరికొత్తగా పేటీఎం యాప్‌ను తీర్చిదిద్దినట్లు మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తెలిపింది. రోజు వారీ లావాదేవీల ప్రక్రియను సులభతరం చేసేందుకు, కృత్రిమ మేధ ప్రత్యేకతలను ఈ యాప్‌నకు జోడించింది. నవీకరించిన యాప్‌లో 15కి పైగా కొత్త సదుపాయాలను చేర్చింది. 12 దేశాల్లోని ప్రవాస భారతీయులు సహా దేశవ్యాప్తంగా వినియోగదార్లు తమ చెల్లింపులను వేగంగా చేసేందుకు ఇవి దోహదం చేస్తాయని వివరించింది. ప్రతి చెల్లింపుపై వినియోగదారులకు డిజిటల్ గోల్డ్ రూపేణా రివార్డులు ఇచ్చే సదుపాయాన్ని పేటీఎం తీసుకొచ్చింది. కృత్రిమ మేధను అనుసంధానం చేయడం వల్ల, వినియోగదార్ల చెల్లింపుల ధోరణులను అర్థం చేసుకోవడంతో పాటు, విడివిడిగా బ్యాంకు ఖాతాలను నమోదు చేసుకునే అవసరం లేకుండా.. యూపీఐ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లోని మొత్తం నిల్వ వివరాలను వేగంగా వినియోగదార్లు తెలుసుకోవచ్చని పేటీఎం వివరించింది. మ్యాజిక్ పేస్ట్ సదుపాయం ద్వారా వాట్సప్ మెసేజ్‌లు, ఫేవరేట్ కాంటాక్టుల జాబితా నుంచి బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్ఐ వివరాలను ఆటోమేటిక్‌గా నింపుకోవచ్చని.. తద్వారా వేగంగా చెల్లింపులు చేసే వీలుంటుందని తెలిపింది.

### రూ. 2.17 లక్షల కోట్లకు చేరిన క్రెడిట్ కార్డుల ఖర్చు



దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. తద్వారా ఖర్చు కూడా అంతే స్థాయిలో ఉందని కేర్ రేటింగ్స్ తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలకు సంబంధించి క్రెడిట్ కార్డులపై డేటా విడుదల చేసిన కంపెనీ, సమీక్షించిన నెలలో క్రెడిట్ ఖర్చులు 23 శాతం వృద్ధితో రూ. 2.17 లక్షల కోట్లకు చేరాయని పేర్కొంది. అంతకుముందు ఆగష్టు నెలతో పోల్చినా కూడా ఇవి 13 శాతం పెరిగాయి. 2020 తర్వాత ఈ స్థాయిలో క్రెడిట్ కార్డు ఖర్చులు నమోదవడం ఇదే తొలిసారి. దీనికి ప్రధానంగా పండుగ సీజన్ గిరాకీకి ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు దోహదపడ్డాయి. ఇదే సమయంలో బ్యాంకులు, ఆన్‌లైన్ స్టోర్లు భారీగా ఆఫర్లు కూడా ప్రకటించాయి. ఫలితంగా చాలామంది తమ క్రెడిట్ కార్డు కొనుగొళ్లను పెంచారు. మరోవైపు సెప్టెంబర్ నెలలో క్రెడిట్ కార్డుల సంఖ్య కూడా అధికంగానే పెరిగిందని కేర్ రేటింగ్స్ తెలిపింది. గతేడాది ఇదే నెలలో 10.6 కోట్ల కార్డులు ఉండగా, ఈ ఏడాదిలో అది 11.3 కోట్లకు చేరింది. ప్రస్తుతం క్రెడిట్ కార్డుల సగటు ఖర్చు సెప్టెంబర్ నెలలో దాదాపు రూ. 20,011కు చేరిందని నివేదిక పేర్కొంది.

## స్పోర్ట్స్

# రంజీల్లో జమ్ముకశ్మీర్ సంచలనం.. 65 ఏళ్లలో ఢిల్లీపై తొలి విజయం!



రంజీ ట్రోఫీలో మరో సంచలనం నమోదైంది. మేఘాలయ బ్యాటర్ ఆకాశ్ కుమార్ చౌదరి ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో రికార్డు నెలకొల్పగా.. దేశవాళీలో పెద్ద జట్టైన ఢిల్లీపై జమ్ము కశ్మీర్ జయభేరి మోగించింది. 65 ఏళ్లలో మాజీ ఛాంపియపై ఆ జట్టుకు ఇదే తొలి విజయం. కమ్రాన్ ఇక్బాల్(133 నాటౌట్), అకీబ్ నబీ(5–35), వన్షాజ్ శర్మ(6–68) బంతితో చెలరేగడంతో దశాబ్దాల కలను సాకారం చేసుకుంది. చిరస్మరణ విజయంతో జమ్ము టీమ్ ఎలైట్ గ్రూప్ డీలో రెండో స్థానానికి ఎగబాకింది. రంజీ ట్రోఫీలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన జమ్ము కశ్మీర్ జట్టు ఢిల్లీకి ఊహించని షాకిచ్చింది. పటిష్టమైన ఢిల్లీ బ్యాటింగ్ లైనప్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ జమ్ము బౌలర్లు తక్కువకే కట్టడి చేశారు. అకీబ్ నబీ(5–35), వన్షాజ్ శర్మ(6–68)లు విజృంభించి విజయానికి బాటలు వేశారు. అనంతరం 179 పరుగుల ఛేదనలో జమ్ము కశ్మీర్ ఓపెనర్ ఖమ్రాన్ ఇక్బాల్ (133 నాటౌట్) శతకంతో కదం తొక్కాడు. క్రీజులో పాతుకుపోయిన కమ్రాన్‌ను ఔట్ చేసేందుకు ఢిల్లీ బౌలర్లు తీవ్రంగా ప్రయత్నించినా లాభం లేకపోయింది.

**నబీ దెబ్బకొట్టినా..**

తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీని అకీబ్ నబీ కోలుకోలేని దెబ్బ తీశాడు. టాపార్డర్ విఫలమైనా కెప్టెన్ అయుష్ బదొని(64), ఆయుష్ డొసెజా(65), సుమిత్ మథూర్(55) అర్ధ శతకాలతో జట్టును ఆదుకున్నారు. ఆఖర్లో అకీబ్ ముష్తాక్(2–30) తిప్పేయగా ఢిల్లీ 211కే ఆలౌటయ్యింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన జమ్ము కశ్మీర్ సారథి పరాస్ డోగ్రా(106), అబ్దుల్ సమద్(85)ల మెరుపులతో మూడొందలు కొట్టింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా పెద్ద స్కోర్ చేయాలనుకున్న ఢిల్లీ బ్యాటర్లను వన్షాజ్ శర్మ(6–68) వికెట్ వేటతో హడలెత్తించాడు. ఆయుశ్ బదొని(72), ఆయుశ్ డొసెజ్(65)లు పోరాడినా.. మిడిలార్డర్, టెయిలెండర్లను వన్షాజ్ పెవిలియన్ పంపగా 277కే ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసింది. ప్రత్యర్థి నిర్దేశించిన ఛేదనలో జమ్ము ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్(133 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. ఢిల్లీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న అతడు.. 20 ఫోర్లు, 3 సిక్సర్లతో జట్టుక చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టాడు.

### దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్.. సవాల్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధమన్న సిరాజ్..!




ఈ నెల 14న నుంచి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తొలి మ్యాచ్ జరుగనున్నది. డిఫెండింగ్ వరల్డ్ టెస్ట్ చాంపియన్ దక్షిణాఫ్రికాపై మెరుగైన ప్రదర్శన చేయాలని టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ భావిస్తున్నాడు. సిరాజ్ భారత బౌలింగ్ లైనప్‌కు నాయకత్వం వహించనున్నాడు. టాప్ టెస్ట్ ర్యాంకర్ జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బౌలింగ్ భారం మోయబోతున్నాడు. 2025–27 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్ అత్యధిక వికెట్లు తీసిన ఈ హైదరాబాద్ బైలర్ స్వదేశంలో జరుగనున్న టెస్ట్ సిరీస్‌లో తనదైన ముద్రవేయాలని భావిస్తున్నాడు. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత జట్టు మూడోస్థానంలో ఉంది. ఈ సైకిల్ ప్రారంభంలో స్వదేశంలో జరిగిన టెస్టుల్లో భారత జట్టు వెస్టిండిస్‌ను ఓడించడంతో పాటు ఇంగ్లండ్‌తో జరిగిన ఐదుటెస్టుల 2–2తో సిరీస్‌ను సమం చేసింది. అదే సమయంలో దక్షిణాఫ్రికా పాకిస్తాన్‌తో జరిగిన 1–1తో డ్రాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ని సాధించింది. ఈ సిరీస్ %ఔజ% సైకిల్‌లో కీలకమైంది తెలిపాడు. దక్షిణాఫ్రికా డిఫెండింగ్ చాంపియన్స్ కాబట్టి.. పాకిస్తాన్‌తో జరిగిన సిరీస్‌ను 1–1తో డ్రా చేసుకున్నప్పటికీ.. ఆ జట్టుపై రాణిస్తామని సిరాజ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం టీమిండియా మంచి ఫామ్‌లోనే ఉందని తెలిపాడు. ఇంగ్లండ్‌పై రాణించడంతోపాటు వెస్టిండీస్ సిరీస్‌ను గెలిచామని సిరాజ్ జియోస్టార్‌తో చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోనూ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. వెస్టిండీస్‌పై సైతం అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. రెండు మ్యాచుల్లో పది వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని.. సవాల్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిరాజ్ తెలిపాడు.

### రాణించిన బంగ్లా బౌలర్లు




రెండు టెస్ట్‌లు, మూడు టీ20ల సిరీస్‌ల కోసం ఐర్లాండ్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ (నవంబర్ 11) తొలి టెస్ట్ మొదలైంది. సిల్హెట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 8 వికెట్ల నష్టానికి 270 పరుగులు చేసింది. వెటరన్ ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ (60), కేడ్ కార్మిచేల్ (59) అర్ధ సెంచరీలతో రాణించగా.. కర్టిస్ క్యాంఫర్ (44), లోర్కన్ టకర్ (41), జోర్డన్ నీల్ (30) ఓ మోస్తరు స్కోర్లతో పర్వాలేదనిపించారు. బ్యారీ మెక్‌కార్తీ 21 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. తొలి రోజు ఆటలో చివరి బంతికి జోర్డన్ నీల్ ఔటయ్యాడు. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ఆండ్రూ బల్బిర్నీ డకౌట్ కాగా.. హ్యారీ టెక్టర్ 1, ఆండీ మెక్‌బ్రైన్ 5 పరుగులు చేసి ఔటయ్యారు. బంగ్లా బౌలర్లలో మెహిది హసన్ మిరాజ్ 3 వికెట్లతో సత్తా చాటగా.. హసన్ మురద్ 2, హసన్ మహమూద్, నహిద్ రాణా, తైజుల్ ఇస్లాం తలో వికెట్ తీశారు. కాగా, ఈ పర్యటనలో రెండో టెస్ట్ నవంబర్ 19 నుంచి ఢాకాలో జరుగుతుంది. అనంతరం నవంబర్ 27, 29, డిసెంబర్ 2 తేదీల్లో మూడు టీ20లు జరుగుతాయి.



# మెగాస్టార్ చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో 'మెగా 158' సెన్సేషన్ ఆయన చేరికతో హైప్ డబుల్!

మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే 'విశ్వంభర' షూటింగ్ దాదాపు పూర్తిచేసిన ఆయన, ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి ఫైనల్ టచ్ ఇస్తున్నారు. ఈ సినిమా పూర్తైన వెంటనే మరో భారీ ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం దర్శకుడు బాబీ కొల్లి డైరెక్షన్‌లో తెరకెక్కనుంది. ప్రస్తుతం 'మెగా 158' ప్రచారం జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా రూపొందనుంది. ఈ సినిమా కాస్టింగ్, టెక్నీషియన్ల ఎంపికలపై గత కొద్ది రోజులుగా ఫిలింసర్కిల్స్‌లో జోరుగా చర్చ నడుస్తోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. 'మెగా 158' సినిమాకి మాలీవుడ్ టాప్ డీఓపీ నిమిష్ రవి సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారని సమాచారం. 'లుకా', 'రోర్‌షాక్', 'కురుప్', 'కింగ్ ఆఫ్ కొట్టా' వంటి మలయాళ చిత్రాలతో అద్భుతమైన విజువల్స్ అందించిన నిమిష్, టాలీవుడ్‌లో 'లక్కీ భాస్కర్' ద్వారా ఎంట్రీ ఇచ్చారు. ఇటీవల భారీ విజయం సాధించిన 'లోకా చాప్టర్ 1' చిత్రానికి కూడా ఆయనే సినిమాటోగ్రాఫర్. ఇప్పుడు ఈ ప్రతిభావంతుడైన టెక్నీషియన్ చిరంజీవి - బాబీ ప్రాజెక్ట్‌తో జాయిన్ అవుతుండటంతో సినిమా హైప్ మరింత పెరిగింది. 'మెగా 158'లో ఇద్దరు హీరోలు కనిపించనున్నారని, అందులో ఒకరుగా తమిళ హీరో కార్తీ ఉండబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా నటించే అవకాశం ఉందని టాక్. హీరోయిన్‌గా మాళవిక మోహనన్ పేరు వినిపించినా, ఆమె దీనిని ఖండించింది. సంగీత దర్శకుడిగా మొదట ఎస్. థమన్ పేరు వచ్చినా, తరువాత దేవిశ్రీ ప్రసాద్ కూడా రేసులో ఉన్నారని ప్రచారం. వీరిలో ఎవరు ఫైనల్ అవుతారో త్వరలో తెలుస్తుంది. చిరంజీవి %-% బాబీ కాంబోలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' 2023 సంక్రాంతికి భారీ హిట్‌గా నిలిచింది. రూ.230 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఆ సినిమా తర్వాత, వీరిద్దరి కాంబోపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# అల్లరి నరేశ్ క్రైమ్ థ్రిల్లర్.. ట్రైలర్ వచ్చేసింది



కామెడీ సినిమాలతో అభిమానులను అలరించిన హీరో అల్లరి నరేశ్. అయితే గత కొంతకాలంగా తన ట్రెండ్‌కు భిన్నంగా మాస్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఉగ్రం, బచ్చలమల్లి చిత్రాలతో తన ట్రాక్ మార్చాడు. అయితే ఈ చిత్రాలేవీ ఆయనకు పెద్దగా కలిసి రాలేదు. అయినా మళ్లీ అదే ట్రాక్‌లో వెళ్తున్నారు. ఈ సారి మాస్‌కు భిన్నంగా క్రైమ్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా అల్లరి నరేశ్ నటించిన క్రైమ్ అండ్ హారర్ థ్రిల్లర 12ఏ రైల్వే కాలనీ ఈ చిత్రాన్ని నాని కాసరగడ్డ దర్శకత్వంలో తెరకెక్కించారు. పొలిమేర చిత్రాల డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ అందించారు. ఈ చిత్రంలో పొలిమేర ఫేమ్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రం నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ట్రైలర్ చూస్తే కథ మొత్తం మర్డర్ కేసు చుట్టే తిరగనున్నట్లు తెలుస్తోంది. ఓ హత్య కేసు ఆధారంగా ఈ సినిమాను రూపొందించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు.

# 3,800 హార్ట్ సర్జరీలకు ఆర్థిక సాయం.. గిన్నిస్ బుక్‌లో బాలీవుడ్ సింగర్



బాలీవుడ్ ప్రముఖ గాయని పలక్ ముచ్చల్ తన మంచి మనసుతో గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకుంది. ఆర్థిక సాయం అందక గుండె సమస్యలతో బాధపడుతున్న దాదాపు 3,800 మందికి పైగా పేద పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు చేయిందేందుకు నిధులు సమకూర్చి గిన్నిస్ బుక్‌లో కెక్కింది సింగర్. పలక్ పలాష్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా నిధులు సమకూర్చి నిరుపేద పిల్లలకు హార్ట్ సర్జరీలు చేయించింది ఈ సింగర్. అయితే ఈ విషయంపై ఇప్పటికే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్న సింగర్.. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. పలక్ ముచ్చల్ ఇండోర్‌లో జన్మించింది. ఒకసారి రైలు ప్రయాణంలో పేద పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన పలక్.. నిరుపేద చిన్నారుల కోసం ఏదైనా చేయాలన్న ఉద్దేశంతో ఈ సేవా సంస్థను స్థాపించింది.



# నిశ్చితార్థం గురించి అఫీషియల్‌గా చెబుతారా?

పాన్ ఇండియా సెన్సేషన్ హీరోయిన్ రష్మిక.. గత 11 నెలల్లో ఐదు విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. రీసెంట్‌గా అయితే 'ద గర్ల్‌ఫ్రెండ్' మూవీతో వచ్చింది. దీనికి అన్నివైపుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఇప్పుడు ఈ మూవీని సపోర్ట్ చేసేందుకు రష్మిక కోసం స్వయంగా విజయ్ దేవరకొండ కూడా రాబోతున్నాడు. గర్ల్‌ఫ్రెండ్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా మాట్లాడిన నిర్మాత అల్లు అరవింద్.. సక్సెస్ మీట్‌కు విజయ్ దేవరకొండని తీసుకొస్తానని అన్నారు. ఇప్పుడు అదే జరగబోతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో బుధవారం సక్సెస్ ఈవెంట్ నిర్వహించబోతున్నారని టాక్. సాధారణంగా చూస్తే ఇందులో పెద్ద విషయమేం ఉండదు. కానీ గతకొన్నాళ్లుగా రిలేషన్‌లో ఉన్న వీళ్లిద్దరూ.. కొన్నాళ్ల క్రితమే రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయం అనధికారికంగా బయటకొచ్చినా విజయ్ గానీ రష్మిక గానీ బయటపడట్లేదు. ఎంగేజ్‌మెంట్ రూమర్స్ తర్వాత విజయ్-రష్మిక కలిసి తొలిసారి స్టేజీపై కనిపించబోతున్నారు. మరి ఇద్దరిలో ఎవరైనా ఈ విషయం గురించి మాట్లాడుతారా అనేది చూడాలి? మరోవైపు విజయ్-రష్మికల పెళ్లి గురించి కూడా అప్పుడే రూమర్స్ వచ్చేస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోనున్నారని అంటున్నారు. ఇప్పుడు కనిపించబోతున్న ఈవెంట్‌లో వివాహం గురించి కూడా ఏమైనా హింట్ ఇస్తారా అనేది చూడాలి.

# నాలుగు డ్యాన్స్ స్టెప్పులు, ఏవో డైలాగ్స్ ఇకపై అలా చేయను



నేను తెలుగు తమిళంలో స్టార్ హీరోలతో నటించాను. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగ చైతన్య, శివకార్తికేయన్, కార్తి, విశాల్..ఇలా హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నాను. అయితే నా కెరీర్ లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదు అని ఇప్పుడు రిగ్రెట్ ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ మూవీస్ లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్స్ వేసి, ఏవో డైలాగ్స్ చెప్పిస్తారు. ఈ రొటీన్ మూవీస్ చేసేప్పుడు నేను రియలైజ్ కాలేదు గానీ ఇకపై అలాంటి మూవీస్ చేయకూడదు అని నిర్ణయించుకున్నా' అని అన్నారు హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్. ఈ బ్యూటీ కీలకపాత్రలో, రష్మిక-దీక్షిత్ శెట్టి జంటగా నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' మూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దుర్గ అనే క్యారెక్టర్‌లో అను నటించింది. ఈ మూవీకి హిట్ టాక్ వచ్చిన నేపథ్యంలో తాజాగా అను మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన అనుభవాలతో పాటు తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సినిమా కోసం మొదట ప్రొడ్యూసర్ ధీరజ్ నుంచి కాల్ వచ్చింది. ఆ తర్వాత రాహుల్ కలిసి స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్, నా క్యారెక్టర్ గురించి విన్న తర్వాత తప్పకుండా ఈ మూవీలో నటించాలని అనిపించింది. అమ్మాయిల గురించి ఒక మంచి విషయం చెప్పే మూవీ ఇది. ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ సినిమా కాబట్టి బాగా చూసుకుంటారనే నమ్మకం ఉంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ హ్యాపీగా ఉంది. అయితే నేను ఏ సినిమా చేసినా ఆ మూవీకి ఎలాంటి ప్రశంసలు వస్తాయని ఆశించను. ఈ చిత్రంలో దుర్గ క్యారెక్టర్ లో నటించాను. ఫస్టాఫ్ లో కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు నా క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయంవేసింది. కానీ ఆ తర్వాత డైరెక్టర్ రాహుల్ నా క్యారెక్టర్ ను తీర్చిదిద్దిన విధానంతో హ్యాపీగా ఫీలయ్యా. రాహుల్ చాలా సెన్సిటివ్ డైరెక్టర్. నా క్యారెక్టర్ ఒక్కటే కాదు, అన్ని పాత్రలను చేయి పట్టి నడిపించారు. కమర్షియల్ మూవీస్ లో మాతో ఓవర్ యాక్షన్ చేయిస్తారు. ఈ చిత్రంలో నాకు అవకాశం వచ్చేసరికే రశ్మికను భూమా పాత్రకు తీసుకున్నారు. నేను భూమా పాత్రలో నటించాలని ఎప్పుడూ అనుకోలేదు. హాలీవుడ్ లో మూవీస్ చూస్తే హీరో హీరోయిన్ విలన్ ఇలా విభజన ఉండదు. ప్రతి ఒక్కరూ కథకు కాంట్రిబ్యూట్ చేసేలా క్యారెక్టర్స్ చేస్తారు. ఈ చిత్రంలో రాహుల్ అలాంటి ప్రయత్నమే చేశారు. అన్ని పాత్రలను జస్టిఫై చేసేలా మూవీ రూపొందించారు. నా కెరీర్ పరంగా అసంతృప్తిగానే ఉన్నా, అయితే నటిగా సంతృప్తి ఉంది. పెద్ద పెద్ద స్టార్స్ తో కలిసి నటించాను. అయితే నాది అవకాశాల కోసం ఆరాటపడే తత్వం కాదు. నాకు వచ్చే సినిమా తప్పకుండా దక్కుతుందని నమ్ముతా. ప్రొడ్యూసర్ ధీరజ్ తో గతంలో ఊర్వశివో రాక్షసివో సినిమా చేశాను. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి చిత్రాలు వర్కవుట్ కావాలంటే ధీరజ్ లాంటి మంచి ప్రొడ్యూసర్ ఉండాలి. మంచి టీమ్ కుదరకే గతంలో కొన్ని ఫీమేల్ సెంట్రిక్ మూవీస్ ఆదరణ పొందలేకపోయాయి. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్స్ స్టేజ్ లో ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.